చరిత్రలో శాశ్వతంగా సెప్టెంబర్ 19


ఎన్నో చారిత్రక ఘట్టాలకు సాక్షి సెంట్రల్ హాలు
పిఎం మోడీ ప్రధాన మంత్రి

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వాయిస్ గత వారం రోజుల్లో ప్రపంచ వార్తలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM కరీంనగర్ fb.com/vaartha
PUBLISHED FROM KARIMNAGAR, WARANGAL, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
20-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 231 పేజీలు : 8+16 వెల : 6.50

# లోక్‌సభకు మహిళా బిల్లు



మంగళవారం న్యూఢిల్లీలో పాతపార్లమెంటు భవనం నుంచి కొత్త భవనంలోకి మంత్రులు, ఎంపీలతో కలిసి వెళ్తున్న ప్రధాని మోడీ

**27 యేళ్ల సుప్తావస్థ నుంచి తిరిగి సభలోకి**

**కొత్త పార్లమెంటు ప్రారంభ సమావేశంలో ప్రవేశపెట్టిన తొలి బిల్లు**

**రాజ్యసభలో గతంలోనే ఆమోదం**

**ఉభయ సభల ఆమోదం తర్వాత మహిళలకు పార్లమెంటు, అసెంబ్లీల్లో 33% ప్రాతినిధ్యం**

**నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమలులోకి**

**ఖర్గే వ్యాఖ్యలతో అట్టుడికిన రాజ్యసభ**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** పార్లమెంటు ఉభయసభల్లో గడచిన 27 ఏళ్లుగా నలుగుతూ వచ్చిన 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. పార్లమెంటరీ వ్యవస్థకు వేదికగా నిలిచిన కొత్త పార్లమెంటు భవనంలో తొలిసారి నిర్వహించిన ప్రత్యేక సమావేశాల్లో ఈ మహిళా బిల్లును ప్రవేశపెట్టారు. నారిశక్తి వందన్ అధినియమ్ 2023 పేరిట మహిళా రిజర్వేషన్ బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేసుకునేందుకు మంగళవారం ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలోని రిజర్వేషన్ అధికరణానికి 128వ రాజ్యాంగసవరణగా న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘువాల్ సభలోప్రవేశపెట్టారు. ఈ బిల్లు ≫2



కొత్తపార్లమెంటు భవనంలో కొలువైన తొలి సమావేశం

## రాష్ట్రంలో 63 చోట్ల మహిళల ఆధిక్యం




**కెసిఆర్, కెటిఆర్, హరీష్‌ల సీట్లు మారే అవకాశం**

**రేవంత్, ఈటల, రఘునందన్‌కు సైతం ఇదే సమస్య**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్19:** తెలంగాణ అసెంబ్లీలో 119 స్థానాలు ఉన్నాయి. వాటిలో 33శాతం సీట్లు అంటే సుమారు 40 స్థానాల్లో మహిళలు ప్రాతినిధ్యం వహించాలి. తెలంగాణ అసెంబ్లీలో తాజా లెక్కల ప్రకారం....63 స్థానాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. మహిళలను రిజర్వ్ చేసేందుకు దీన్నే ప్రాతిపదికగా తీసుకుంటే సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, బిజెపి సీనియర్ నేతలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు తదితరులు తమ స్థానాలను మార్చుకోవాల్సి ఉంటుందని సమాచారం. ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో మెజారిటీ స్థానాల్లో మహిళల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ స్థానాలను మహిళలకు కేటాయించాల్సి వస్తే,ప్రధాన పార్టీల్లోని సీనియర్లు ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వస్తుంది. పురుషుల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాలు ఇలా ఉన్నాయి:ఆదిలాబాద్-1,14,016 (జోగురామన్న), బోథ్(ఎస్టీ)-1,02,576(అనిల్ జాదవ్),ఖానాపూర్(ఎస్టీ)-1,04,537 (భూక్య ≫7

## ప్రజలను మభ్యపెట్టేందుకే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు

**వారు డబ్బులిస్తే తీసుకొని ఓటు 'కారు'కే వేయండి: మంత్రి కెటిఆర్**

**బిజెపి నేత చిన్న సత్యనారాయణ బిఆర్ఎస్‌లో చేరిక**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్19:** ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అంటోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మండి పడ్డారు. ముఖ్యమంత్రి ఎవరు అవుతారో తెలియని కాంగ్రెస్... ఆరు గ్యారంటీ ఇస్తుందటనని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కటిక చీకట్లు,తాగునీటికి ఇక్కట్లు ఎరువులు,విత్తనాల కోసం కష్టాలు గ్యారంటీ అని అన్నారు. కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు, దళితబంధుకు రాంరాం గ్యారంటీ అన్నారు. బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోనేరు చిన్న సత్య నారాయణ మంగళవారం తెలంగాణ భవన్‌లో కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు సిఎంలు,రాష్ట్రంలో రాజకీయ అస్థిరత మాత్రం గ్యారంటీని ధ్వజమెత్తారు. ఆరు గ్యారంటీలని డైలాగులు కొట్టిన కాంగ్రెస్ పార్టీ... ఒక అభివృద్ధినైనా ప్రస్తావించానని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17న జాతీయ సమైక్యత దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ≫7

## అక్టోబర్ 1న మిలాద్ ఉన్‌నబీ ఊరేగింపు

3లో

## మహిళా రిజర్వేషన్ బిల్లు మాదే!

**కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** ప్రత్యేపార్మలెంటు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం ప్రవేశపెట్టింది.అంతకుముంద జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మహిళా రిజర్వేషన్ బిల్లుఉ మంత్రి వర్గం ఆమోదంకూడా తెలిపింది. ఈనేపత్యంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు పార్లమెంటరీపార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ స్పందించారు. ఈ మహిళ రిజర్వేషన్ బిల్లు తమదేనని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా డిమాండ్ మహిళ ≫2

# మేం వస్తే 'ధరణి'ని రద్దు చేస్తాం

**నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ స్లోగన్ కాదు, కెసిఆర్ స్లోగన్: రేవంత్**

**హైదరాబాద్, సెప్టెంబరు 19 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజులు స్వేచ్ఛా, ఆత్మగౌరవాన్ని కోరుకుంటున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు.గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనేది తెలంగాణ ప్రజల స్లోగన్ కాదని, అది కెసిఆర్ స్లోగన్ అన్నారు. కెసిఆర్, కెటిఆర్ చింతకు ఉరేసుకుని సచ్చినా ధరణి రద్దు చేస్తామన్నారు. ధరణి కెసిఆర్ కుటుంబానికి ఏటిఎంలా మారిందన్నారు. దోరల ధరణికి ప్రతిరూపమే ధరణి అన్నారు. తెలంగాణలో భూ సమస్యల ప్రధానమైందని, భూమి కోసమే సాయుధ పోరాటం జరిగిందన్నారు. దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. దేశం గురించి బిజెపికి ఏం తెలుసు అంటూ ప్రశ్నించారు. వాళ్లకేం సంబందం అన్నారు. మత విద్వేషాలతో రాజకీయాలు చేసే బిజెపి భరతమాత గురించి మాట్లాడే అర్హత ఉందా అంటూ ప్రశ్నించారు. ఉద్యమకారులకు భూమి ఇవ్వడం అంటే వాళ్లని గుర్తించి గౌరవం ఇవ్వడం అన్నారు. బండి సంజయ్, రాజగోపాల్‌పరెడ్డి, విశ్వేశ్వరెడ్డి లేవనెత్తిన అంశాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమాధానం ఇవ్వాలన్నారు. హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశాలు, విజయభేరి, కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీ కార్డులను ప్రజలకు చేరవేసే కార్యక్రమాలు సెప్టెంబరు 16,17,18 తేదీలలో జరిగాయన్నారు. ఈ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో విజయవంతం చేసిన సోనియాగాంధీ రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసిసి నేతలకు, రాష్ట్ర స్థాయి నాయకులు, కాంగ్రెస్ శ్రేణులకు దన్యవాదాలు తెలిపారు. 70 సంవత్సరాల తరువాత హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశాలు జరిగాయన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను సోనియాగాంధీ ప్రకటించారు. ఇచ్చిన వాటికి తప్పకుండా అమలు చేస్తామన్నారు. బిఆర్ఎస్‌కు ఇక మిగిలింది మరో 99 రోజులే అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను నెరవేర్చారు. తెలంగాణ తల్లి సోనియమ్మను స్వాగతించాల్సిపోయి బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, రాజకీయ విచక్షన కోల్పోయి మాట్లాడుతున్నారన్నారు. నల్లధనం తెస్తామని, ఉద్యోగాలు ఇస్తామని మోడి మోసం చేశారన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు అంటూ కెసిఆర్ మోసం చేశారు. 2014 నుంచి 2015 వరకు ఇచ్చిన హామీలు, తెలంగాణ వచ్చిన కెసిఆర్ ఇచ్చిన హామీలపై చర్చ పెట్టాలన్నారు. ఎవరి మాట ఎవరు తప్పారో, ఎవరు అమలు చేశారో తెలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం, ప్రజల అవసరాలు, అనుగుణంగానే కార్యాచరణ ఉంటుందన్నారు. జాతీయ స్థాయిలో నిర్ణయాలు తీసుకోవాలని హరీష్‌రావు మొండి వాదనలు చేస్తున్నారన్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో పాత పార్లమెంటు చివరి రోజున గ్రూప్ ఫోటో కోసం సహచర ఎంపీలతో కలిసి ఆసీనులైన ప్రధాని మోదీ

## జనసేనకు మళ్లీ 'గ్లాసు'

**కేటాయించిన ఇసి**

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ఎన్నికల సంఘం తిరిగి గ్లాస్ గుర్తును కేటాయించింది.ఆ మేరకు ఆ పార్టీ ఒక ప్రకటన విడుదల చేస్తూ తమ పార్టీకిగా ఎన్నికల గుర్తుగా గ్లాసును తిరిగి కేటాయంచినందుకు ఎలక్షన్ కమీషన్‌కు కృతజ్ఞతలు తెలిపింది.2019లో ఏపీ జరిగిన ఎన్నికల్లో జనసేన గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేసింది. ఏపీలో 137 అసెంబ్లీ సానాలకు,కొన్ని, పార్లమెంటు స్దానాలకు జనసేన పోటీ చేసింది.రాజోలు అసెంబ్లీ స్దానాన్ని గెలుచుకుంది. అయితే ఏ ఒక్కస్దానంలో గెలవలేదు.ఈ పర్యాయం తిరిగి ఆ పార్టీ రెండు తెలుగురాష్ట్రాల్లో పోటీకి సిద్ధమవుతుంది.జనసేన గాజు గ్లాస్ గుర్తును కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల రద్దు చేసినట్లు ప్రకటించింది.దీంతో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ పొత్తులో ఆ పార్టీ గుర్తుపైన పోటీ చేస్తుందనే ప్రచారం జరిగింది.అందుకనుగుణంగా జనసేన పార్టీ నేత నాదెండ్ల మనోహర్‌పేరుతో సామాజిక మాధ్యమాల్లో లేఖ ట్రెండయింది.ఇదీ వివాదస్పదంశంగా మారిన క్రమంలో జనసేన పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం లేవనెత్తిన అంశాలకు బదులిచ్చింది.,అందుకు సంతృప్తి చెందిన ఎన్నికల సంఘం జనసేనకు తిరిగి గ్లాస్ గుర్తును కేటాయించింది.ఈ విషయాన్నే జనసేన పార్టీ ఒక ప్రకటన ద్వారా వెల్లడించింది.ఇది తమ పార్టీకి శుభ పరిణామంగా ఆ పార్టీ అభివర్ణించింది.తమకు పార్టీ ఎన్నికల గుర్తు గ్లాసును తిరిగి కేటాయించడంపై ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఎక్స్(పూర్వపు టీ ్వటరు వేదిక)గా కృతజ్ఞతలు తెలిపారు.

## నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం

**గుర్తు తెలియని వాహనం ఢీ కొని వాకింగ్ దంపతులు మృతి**

**పానగల్లులో విషాదఛాయలు**

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 19 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా కేంద్రంలో ఘోర ప్రమాదం జరిగింది. పానగల్ ఉదయ సముద్రం ప్రాజెక్ట్ దిగువన మంగళవారం తెల్లవారుజామున చందనపల్లి రోడ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దంపతులు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. వివరాల్లోకి వెళితే నల ్లగొండ పట్టణంలోని పానగల్లుకు చెందిన ఓర్సు విష్ణు(34), ఓర్సు స్వప ్న(29) దంపతులు ఇద్దరు ప్రతిరోజులాగానే మంగళవారం తెల్లవారుజామున ఉదయసముద్రం దిగువన చందనపల్లి రోడ్డువైపు వాకింగ్ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు విష్ణు నాగార్జున డిగ్రీ కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. మృతులకు ఇద్దరు పిల్లలున్నారు. ఈ విషయం తెలుసుకున్న టు టౌన్ ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాకింగ్ వెళ్లిన దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందటంతో పానగల్లులో విషాధఛాయలు అలుముకున్నాయి.

**రూ.2లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించిన కంచర్ల..**

పానగల్ వద్ద మార్నింగ్ వాక్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని మరణించిన ఓర్సు విష్ణుమూర్తి స్వప్న దంపతుల పార్థీవ దేహాలను నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీలో సందర్శించి నివాళులర్పించారు. ఎన్‌జి కళాశాలలో కాంట్రాక్ట్ లెక్చరర్‌గా పని చేస్తున్న విష్ణుమూర్తి అతని భార్య స్వప్న రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత దురదృష్టకరమైన విషయమని వారి పిల్లలు అనాథలయ్యారని వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. వారి పిల్లల పేరు మీద రూ.2 లక్షలు డిపాజిట్ చేస్తామని ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, కౌన్సిలర్ అలకుంట్ల మోహన్‌బాబు, పట్టణ పార్టీ కార్యదర్శి సందినేని జనార్ధన్‌రావు, సూర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు

**రెండు రోజుల్లో తీర్పు**

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏపీ అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నాయుడు క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో మంగళవారం వాదనలు ముగిసాయి.మంగళవిఆరం మధ్యాహ్నం 12 గంటల నుంచి దాదాపు అయిదుగంటల పాటు వాదనలు కొనసాగాయి.ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వు చేసినట్లు రాష్ట్ర ఉన్నత న్యాయస్దానం ప్రకటించింది.మరో రెండు రోజుల్లో తీర్పు వెల్లడించనున్నట్లు తెలిపింది.ఈ కేసులో ఇరుపక్షాల తరుపున ఐదుగురు న్యాయవాదులు వాదనలు వినిపించారు.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ అసలు ఈ కేసులో అవకతవకలు జరిగాయా?.లేదా ? డబ్బులు పోయాయని సీఐడీ ఆరోపిస్తున్నప్పటికి..అసలు డబ్బు ఎక ్కడికి వెళ్ళిందో ఆధారాలు చూపకపోవడం నైపుణ్య కేంద్రాలు ఇప్పటికి తెరిచే ఉండటం.వాటిలో యువతకు శిక్షణ సైతం కొనసాగుతున్న పరిస్దితులను చం ద్రబాబు తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు.ఎని ్నకల వేళ కావాలనే కుట్రపూరితంగా ఈ కేసులో చంద్రబాబును ఇరికించారని హైకోర్టు దృష్టికి తీసుకెళ్ళారు.ఈ కేసులో ఫిర్యాదే ఓ అభూత కల్పని అని,ఎఫ్ఐఆర్ చట్టవిరుద్ధంగా ఉందంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీశ్ సాల్వే,సిద్దార్ లూద్రా హైకోర్టు ధర్మాసనం ముందు తమ వాదనలు వినిపించారు.ఇదంతా భోజనం విరామం ముందు జరుగగా అనంతరం సీఐడీ తరపున వర్చువల్‌గా సుప్రీంకోర్టు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు.పక్కా నిందితునిగా చంద్రబాబు స్కిల్ స్కామ్‌లో ఉన్నారని ముకుల్ హైకోర్టుకు వివరించారు.ఆయన క్వాష్ పిటిషన్‌కు అనర్హుడన్నారు.

ఎఫ్ఐఆర్ వేసిన వెంటనే చంద్రబాబును అరెస్ట్ చేయలేదు.రెండేళ్ళు అన్ని సాక్ష్యాలు సేకరించాకే అరెస్ట్ చేసారని తెలిపారు.పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి చంద్రబాబు క్వాష్ పిటిషన్ కొట్టివేయలని ముకుల్ రోహిత్గీ విధించారు. సెక్షన్319 ప్రకారం చార్జీషీట్లు ఎన్ని అయినా వేయవచ్చునన్నారు.ఎంతమంది సాక్షులను అయినా చేరొచ్చునని సీఐడీ తరపున న్యాయవాదులు ముకుల్ రోహిత్గీ,ఎజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి హైకోర్టుకు తమ వాదనలో వివరించారు. రూ.మూడు వేల కోట్లు ఎక్కడికి వెళ్ళాయో నిగ్గు తేల్చాల్సి ఉందని వారు హైకోర్టుకు వివరించారు.నిబంధనలకు వ ్యతిరేకంగా ఎంవోయూ నుంచి సబ్ కాంట్రాక్టుకు ఎలా వెళ్ళింది? అని ప్రశ్నించారు.అన్ని బోగస్ కంపెనీలు కలిపి ప్రజాధనాన్ని లూటీ చేసాయన్నారు.ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా నిధులు దుర్వినియోగం జరిగిందని వాదించారు.ఈ డీల్‌కు ఆమోదం లేదని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.చంద్రబాబు పథకం ప్రకారమే తన అనుచరులతో కలిసి బోగస్ కంపెనీల పేరుతో రూ.371 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.దీంతో హైకోర్టు తీర్పు రెండు రోజుల తరువాత ఎలా ఉంటందనే ఉత్కంఠకు తెరలేచింది.




### ఎసిబి కోర్టులో విచారణ 21కి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:**చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో తీర్పు రిజర్వులో ఉన్నందున అటు ఏసీబీ న్యాయస్దానంలో సీఐడీ దాఖలు చేసిన చంద్రబాబు కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. తన రిమాండ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్,మధ్యంతర బెయిల్ పిటిషన్లపైనా విచారణ వాయిదా పడింది.పిటిషన్లపై విచారణను ఈ నెల 21కు ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. హైకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దృష్ట్యా విచారణ వాయిదా పడింది. ఫైబర్‌నెట్ కుంభకోణంలో చంద్రబాబు నిందితునిగా ఉన్న కేసులో పిటి వారంట్ కోరుతూ సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో మరో పీటీ వారంట్ పిటిషన్ దాఖలైంది. ఫైబర్‌నెట్ కుంబకోణలో చంద్రబాబు ప్రధాన నిందితునిగా ఉన్నారంటూ సీఐడీ పిటిషన్‌లో స్పష్టం చేసింది.రూ.121 కోట్లు నిధులు గోల్‌మాల్ అయ్యాయని దర్యాప్తులో తేలిందని సీఐడీ ఏసీబి కోర్టుకు వివరించింది. 2021లోనే ఫైబర్ నెట్‌కుంభ కోణంలో 19మందిపై సీఐడీ కేసు నమోదు చేసింది.ఆ నాటి ఎఫ్ఐఆర్‌లో ఏ1గా వేమూరి ప్రసాద్,ఏ2గా మాజీ ఎండి సాంబశివరావులున్నారు.



డబుల్ బెడ్ ఇంటి పత్రాలను లబ్ధిదారుకు అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు నెలలకో సిఎం: మంత్రి హారీశ్‌రావు

**పెద్దశంకరంపేట, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి వస్తారని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హారీశ్‌రావు విమ ర్శించారు. మంగళవారం మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో నిర్మించిన వంద డబుల్ బెడ్‌రూం ఇళ్లను నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి రెండో రాజధానికిగా బెంగళూరును చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులకు రెండవ హైకమాండ్ బెంగళూరులో తయారైందన్నారు. కాంగ్రెస్ నాయకులు హైకమాండ్ దగ్గరికి ఢీల్లీకి వెళ్లేందుకు వయా బెంగళూరు నుండి వెళ్లాల్సి న పరిస్థితులు తయారయ్యాయని పేర్కొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు సంతకాలు లేని పోస్టుడేటెడ్ చెక్కులని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో విడుదల చేస్తుందని, ఈ మెనిఫెస్టో అద్భుతంగా ఉంటుందన్నారు.

## వివేకా హత్య కేసు.. భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం వాయిదా

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ముద్దాయిగా సిబిఐ అరెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వుంచి న వై.ఎస్ భాస్కర్ రెడ్డి బెయిల్‌పై నిర్ణయాన్ని నాంపల్లి సిబిఐ కోర్టు బుధవారానికి వాయిదా వేసింది. అనారోగ్య కారణాల రీత్యా 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇవ్వా లని భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సిబిఐ కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఇదే సమయంలో భాస్కర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై చంచల్‌గూడ అధికారులు ఒక నివేదికను కోర్టుకు సమర్పించారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి బెయిల్‌పై నిర్ణయాన్ని బుధవారానికి వాయిదా వేశారు.

## ఎస్సీఎస్టీ ఒబిసి మహిళలకు ప్రత్యేక కోటా ఇవ్వాలి



**లక్నో, సెప్టెంబరు 19:** లోక్‌సభలో ప్రవేశపెట్టిన కొత్త మహిళా రిజర్వేషన్ బిల్లు ఒబిసి, ఎస్సీ ఎస్టీ వర్గాల్లోని మహిళల రిజర్వేషన్లు కూడా కొనసాగేటట్లు చూడాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి పేర్కొన్నారు. బిఎస్పీతోపాటే అనేక పార్టీలు తమ ఓటును మహిళా రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా వేస్తాయని, ఈసారి ఈ బిల్లు ఖచ్చితంగా ఆమోదం పొందు తుందన్నారు. రెండున్నర దశాబ్దాలకు పైబడి పెండింగ్‌లో ఉన్న ఈబిల్లుకు ఇప్పుడయినా మోక్షం లభిచిందన్నారు. గతంలోనే తమ పార్టీ తరపున తాను పార్లమెంటులో మహిళలకు ఇపుడుతెస్తున్న 33శాతం కాకుండా 50శాతం రిజరక్వేషన్లు అమలుచేయాలని డిమాండ్‌చేసానన్నారు. రాష్ట్రాల అసెంబ్లీల్లోకూడా ఇదేరావాలనిమహిళల జనాభా ఆధారంగా ఈరిజర్వేషన్ రావాలని కోరినట్లు గుర్తుచేసారు. అంతేకాకుండా ఒబిసి, ఎస్సీ,ఎస్టీ వర్గాల్లోని మ హిళలకు ప్రత్యేక కోటా ఉండాలని ఆమెడిమాండ్‌చేసారు. బిల్లుప్రవేశపెట్టి సాగదీయకుండా వెనువెంటనే ఆమోదం పొందేటట్లుచూడాలని, పునర్విభజన తర్వాత అమలుకు వచ్చేసరికి అయినాసరే బిల్లులో ఎలాంటి లోపాలు లేకుండా ఏ వర్గానికి అన్యాయం జరక్కుండా పాలకులు చూడాలని మాయావతి సూచించారు.

## సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్‌పై విచారణ

### సౌకర్యాలపై నివేదిక ఇవ్వాలని సర్కార్‌కు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలోని సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వ హాస్టళ్లలో బాలల హక్కుల పరిరక్షణ కోసం జాతీయ కమిషన్-2018 నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా వసతుల్లేవంటూ దాఖలైన పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజనన బెంచ్ మంగళవారం విచారించింది. ధర్మాసనం ముందు పిటీషనర్ తన వాదనలు వినిపిస్తూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, బాలికలు, బాలురు జీవించే హక్కును కలిగి ఉన్నారన్నారు. అయితే నాణ్యమైన ఆహారం లేకుండా గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీరు, కిచెన్, మరుగుదొడ్లు పరిశుభ్రత లేక విద్యార్థులు కడుపు నొప్పి, తలనొప్పి, తీవ్రమైన జర్వరంతో బాధపడుతున్నారని హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా గురుకులాల్లో సౌకర్యాలు కల్పించడం లేదని, పది మందికి ఒకే బాత్‌రూం, ఏడుగురికి ఒక టాయిలెట్, 50 మందికో వార్డెన్ ఉండాలనే నిబంధనలను తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పిటీషనర్ తరపు లాయర్ వాదించారు. పిటీషనర్ వాదనలు విన్న ధర్మసనం సమగ్ర నివేదికను సమర్పించాని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టళ్లలో బాత్‌రూమ్స్, టాయిలెట్స్, దిండ్లు, పరుపులు తదితర సౌకర్యాలు విద్యార్థులుకు సరిపడా ఉన్నాయో లేవో చెప్పాలని తెలిపింది. తదుపరి విచారణను అక్టోబరు 6వ తేదీకి వాయిదా వేస్తూ ధర్మాసనం నిర్ణయం తీసుకుంది.

# నేరగాళ్లకు శిక్షల శాతం పెరగడంపై డిజిపి సంతృప్తి

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేరగాళ్లకు శిక్షల శాతం పెరుగుతుండడంపై డిజిపి అంజనీ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. దీనిని ఇదే విధంగా కొనసాగించాలని ఆయన కోరారు. మంగళవారం నాడు డిజిపి కార్యాలయంలో ఆగస్టు నెలకు సంబంధించి రాష్ట్ర స్థాయి క్రైం రివ్యూ మీటింగ్‌లో డిజిపి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు జరిగిన వెంటనే పోలీసులు స్పందిస్తున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో నేరగాళ్లను అరె స్టు చేస్తుండడం, వారికి కోర్టుల్లో శిక్షలు పడేలా చేసేందుకు అన్ని విభాగాల పోలీసులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ఈ ఏడాది ఇప్పటి వరకు 135 కేసుల్లో నేరగాళ్లకు జీవిత ఖైదు శిక్షలు పడ్డాయని, ఇందులో 14 ఘటనలు రాచకొండ పరిధిలో, 13 సైబరాబాద్ పరిధిలో, 12 సంగారెడ్డి, 10 జగిత్యాల్, హైదరాబాద్, నిజా మాబాద్‌లలో తొమ్మిదేసి ఘటనలు వున్నాయని ఆయన తెలిపారు. కీలక కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు శిక్షలు పడేలా చేసిన ఆయా ప్రాంతాల పోలీసులను డిజిపి ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే ఒరవడిని కొనసాగించాలని ఆయన కోరారు. దీం తో పాటు ఆయా జిల్లాలు, కమిషనరేట్లలో నేరాలకు సంబం ధించిన వివరాలను డిజిపి ఆరా తీయడంతో పాటు వీటి తగ్గుదలకు సూచనలు చేశారు. వర్చువల్‌గా జరిగిన ఈ సమావేశంలో డిజిపి కార్యాలయంలో డిజిపి అంజనీ కుమార్‌తో పాటు సిఐడి చీఫ్ మహేష్ భగవత్, మల్టీ జోన్ ఐజిలు షా నవాజ్ ఖాసీం, చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొనగా ఆయా జిల్లాలు, కమిషనరేట్ల నుంచి అక్కడి అధి కారులు పాల్గొన్నారు.



క్రైం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ తదితరులున్నారు

# బ్రిటీష్ నీతి అనుసరిస్తోన్న బిజెపి

### ప్రజలను విడదీసి పాలించే ప్రయత్నం

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త :** బ్రిటీష్ వారి నీతిని బిజెపి అనుసరిస్తుందని, ప్రజలను విడదీసి పాలించే ప్రయత్నం చేస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. భారత నిర్మాణంలో నెహ్రూ దూరదృష్టి అమోఘం అన్నారు.

స్వాతంత్ర్య తెలంగాణ ఉద్యమంలో పాత్ర లేని బిజెపి ఈ రోజు మాట్లాడుతుందన్నారు. నెహ్రూ, పటేల్ మైత్రి నిర్ణయాలు సమిష్టిగా చేశారన్నారు. దేశ హోంమంత్రి అమిత్ షా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేయడం దురదృష్టకరం అన్నారు. పటేల్ ప్రజా నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నారు. గుండు సూది తయారు కానీ దశ నుంచి రాకెట్ పంపించే స్థాయి వరకు భారత్ ఎదగడం వెనుక నెహ్రూ, గాంధీ కుటుంబ త్యాగం ఉందన్నారు.

1981లో పుట్టిన బిజెపి మాట్లాడే అర్హత లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. విజయభేరి సభ విజయం చూసి బిజెపి, బిఆర్ఎస్‌లకు భయం వేస్తుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల్లో ఏ మంత్రికి స్వేచ్ఛలేదన్నారు. రజాకార్లు, నిజాం వ్యతిరేక పోరాటంలో ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి లేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారు, ఎన్ని రెచ్చగొట్టే సినిమా తీసినా శాంతిభద్రతలను దెబ్బతీయలేదన్నారు. కేబినెట్‌లో ఒక్క మహిళా లేరని తండ్రిని అడగలేని ధైర్యం కవితదన్నారు. కవిత ఎక్కడ ఉద్యమం చేసింది? ఎక్కడ పోరాటం చేసిందన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్ స్వాగతిస్తుందన్నారు. బిజెపికి దమ్ము ధైర్యం ఉంటే తెలంగాణలో బినామీ చట్టాన్ని అమలు చేయాలన్నారు.

## టాలీవుడ్ డ్రగ్స్ కేసు.. హీరో నవదీప్ ఇంట్లో టి.నాబ్ అధికారుల సోదాలు

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** ఇటీవల వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ కేసుకు సంబంధించి తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) అధికారులు మంగళవారం నాడు తెలుగు సినిమా హీరో నవదీప్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మాదాపూర్‌లోని నవదీప్ ఇంట్లో టి.నాబ్ అధికారులు ఉదయం 11 గంటల సమ యంలో ఈ సోదాలు నిర్వహించగా ఆ సమయంలో నవదీప్ ఇంట్లో లేకపోవడం గమనార్హం. ఇటీవల రట్టయిన డ్రగ్స్ దందాలో నాగరత్నం రెడ్డి అనే నిర్మాత మాదకద్రవ్యాలతో పట్టుబడడం తెలిసిందే. అతనితో పాటు మరికొందరు కూడా దొరికిపోయారు. వీరిలో హీరో నవదీప్‌కు స్నేహితుడుగా వున్న రాంచంద్ కూడా వున్నాడు. రాం చంద్‌ను విచారించగా తాను నవదీప్ కోసం మాదకద్రవ్యాలను ఖరీదు చేశానని, గతంలో అనేకమార్లు డ్రగ్స్‌ను అతనికి ఇచ్చానని చెప్పాడు. దీంతో ఈ కేసులో నవదీప్‌ను ఎ-29గా పోలీసులు చేర్చి అతనికోసం గాలింపు జరపగా అప్పటికే అతను అజ్ఞాతంలో వెళ్లాడు. ఓవైపు నవదీప్ కోసం టి.నాబ్ అధికారులు గాలింపు జరుపుతుండగా మరోవైపు అతను హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేసి పోలీసులు తనను అరెస్టు చేయకుండా స్టే పొందాడు. ఈ స్టే ఇలావుండగానే మంగళవారం ఉదయం టి. నాబ్ అధికారుల బృందం మాదాపూర్‌లోని నవదీప్ ఇంట్లో సోదాలు నిర్వహించింది. టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నవదీప్‌కు సంబంధాలున్నాయని ఈ సందర్భంగా టి.నా బ్ అధికారులు మీడియాకు తెలిపారు. నవదీప్‌ను అరెస్టు చేయకుండా మాత్రమే స్టే వుందని, అతని ఇంట్లో సోదాలు చేయకుండా ఎలాంటి ఆదేశాలు లేవని ఈ సందర్భ ంగా అధికారులు తెలిపారు. నవదీప్ ఇంట్లో సోదాలు నిర్వహించిన అధికారులు అతని ఇంట్లో ఏం దొరికిందనే వివరాలను వెల్లడించలేదు.

మరోవైపు ఇదే సమయంలో నవదీప్ మంగళవారం నాడు మరోసారి హైకోర్టును ఆశ్రయించి టి. నాబ్ అధికారులు తనను వేధిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశాడు. ఇంకోవైపు నవదీప్‌ను అరెస్టు చే యకుండా వుండేందుకు హైకోర్టు ఇచ్చిన స్టేపై టి.నాబ్ అధికారులు కౌంటర్ దాఖలు చేసేందుకు రెడీ అవుతున్నారు. టాలీవుడ్ డ్రగ్స్ దందాలో నవదీప్‌కు సంబంధాలు న్నట్లు తమ వద్ద వున్న ఆధారాలను, అతని అనచరుడు రాంచంద్ ఇచ్చిన వాంగ్మూలం వివరాలను కోర్టుకు సమర్పించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఒకటి రెం డు రోజుల్లో ఈ కౌంటర్ దాఖలయ్యే వీలుంది.

# 'బొట్టు పెట్టు' కార్యక్రమంతో ఓటరు నమోదు చేయాలి

### జిల్లాలో జెండర్ డిడబ్ల్యుడి ఓటర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి

### రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు

**నర్సాపూర్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** స్వీప్ కార్యక్రమంలో బాగంగా బొట్టు పెట్టు కార్యక్రమాల్లో గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కొత్త ఓటర్లను నమోదు చేసుకోవాలని, అదేవిదంగా జిల్లాలో జెండర్ డిడబ్ల్యుడి ఓటర్లకు ప్రాదాన్యత ఇవ్వాలని ఓటరు జాబితా పరిశీలకురాలురాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు పెర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాజర్షిషా తో కలిసి మంగళవారం నర్సా పూర్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఓటర్ల జాబి తాను పరిశీలించి గ్రామంలో పర్యటించి పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు.ఈ సందర్బంగా ఓటరు జాబితా పరిశీలకురాలురాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు మాట్లాడుతూ ఒకటి వ తేదీ అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు పోస్టల్ ద్వార కార్డు అందుతుందని తెలిపారు. జెండర్ రేషియో ప్రకారం మహిళా ఓటరు నమోదు ఖచ్చితంగా చేయాలన్నారు.జెండర్ రేషియో సిడబ్ల్యుడి ఓటర్లకు ప్రాధాన్యత ఇవ్వగలరని సూచించారు.స్వీప్ కార్యక్రమంలో బాగంగా పోలింగ్ స్టేషన్ పరిధిలోని బిఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి కొత్తగా ఓటరు నమోదును వేగవంతంత చేయాలన్నారు.ఈ నెల 19 వ తేదీ చివరి తేదీగా ఎలక్షన్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు.

# ఒబిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

### బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్




మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తదితర బిఎస్పీ నాయకులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** చట్టసభల్లో మహిళలకు కల్పించిన 33శాతం రిజర్వేషన్లలో ఓబిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలన్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన మహిళా బిల్లును స్వాగిస్తున్నట్లు, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదిక 50శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడిమా సమావేశంలో వచ్చే ఎన్నికల్లో లబ్దికోసమే బిజెపి 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు ప్రజలు నమ్మొద్దని, ఆ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలు అమలులో ఆచరణసాధ్యం కావని, కేవలం ఆధిపత్య పాలకులు పథకాలకు లబ్దిదారులుగా మార్చారని, బహుజనులకు అధికారంలో మాత్రం వాటా ఇవ్వలేదని, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఈ హామీలు ఎందుకు అమలు చేయడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఒరిగిందేమీలేదని స్పష్టం చేశారు.

ఇక అసెంబ్లీ సాక్షిగా సీఎం కెసిఆర్ ప్రకటించిన 13,086 ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేస్తూ, డీఎస్సీ వ్రాతపరీక్షలను ఆరునెలలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులను క్రమబద్దీకరించాలని, ఈమేరకు కెసిఆర్‌కు బహిరంగలేఖ వ్రాసినట్లు తెలిపారు.

దళిత ఐఎఎస్ అధికారి జి.కృష్ణయ్యను హత్యచేసిన ఆనంద్‌మోహన్ శిక్షను తగ్గించి జైలునుండి విడుదల చేయడంపట్ల ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, బీహార సీఎం నితీష్‌కుమార్‌ను నిలదీశారు. ఈడీ కేసులను తప్పించుకోవడానికే కవిత మహిళా బిల్లుకోసం ధర్నాచేశారని ఆరోపిస్తూ బిఆర్ఎస్‌లో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేవలం ఆరుగురు ఆధిపత్య వర్గాలకు చెందినవారే ఉన్నారని గుర్తుచేశారు. నిజంగా కవితకు చిత్తశుద్ధి ఉంటే బిఆర్ఎస్ పార్టీలో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## రాహుల్‌గాంధీ మాటలు సమంజసమే

### ఎంఐఎం, బిఆర్ఎస్ సయామీ కవలలే

### బిజెపి నాయకురాలు విజయశాంతి ట్వీట్

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** ఎంఐఎం, బిఆర్ఎస్ ఒక్కటేనని, సయామీ ట్విన్స్ అని ఎప్పటి నుంచో తాను చెబుతున్న మాటలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా విజయభేరిలో చెప్పడం ఎంతైనా సమంజసం అని బిజెపి నేత విజయశాంతి అన్నారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. అయితే మిగితా ఎక్కడో రాష్ట్రాల్లో ఎంఐఎం, కాంగ్రెస్‌ను ఓడించడానికి ప్రయత్నిస్తున్నదనే వ్యాఖ్యానం పూర్తిగా అయోమయ అంశం అన్నారు. అర్థం కాని విషయం అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో ఎంఐఎం నప్రేరేపిత ఓట్లు కాంగ్రెస్‌కు రాకపోవడం వల్లనే బిజెపి గెలుస్తున్నదా? కాంగ్రెస్ ఓడిపోతున్నదా? ఆ విధంగా కాంగ్రెస్ దేశంలోని అనేక రాష్ట్రాలలో గెలవలేని పరిస్థితులు ఉన్నాయా? అన్నారు. ఎంఐఎం లేకుండా దేశంలో ఎక్కడా కూడా గెలవడం సాధ్యం కాదేమో అన్న కాంగ్రెస్ అభిప్రాయమా? న్నారు. ఒక్క మాటలో, దేశమంతటా ప్రోద్భలిత వర్గాలను కాంగ్రెస్ కంటే ఎక్కువగా ఎంఐఎం మరింత ప్రభావితం చేయగలుగుతుందా అంటూన ప్రశ్నించారు. ఏదిఏమైనా తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన సోనియాగాంధీని రాష్ట్ర ప్రజలందరం తప్పక అభిమానంతోనే చూసామన్నారు. రాజకీయాలకు అతీతంగా గౌరవిస్తామన్నారు.

## అక్టోబర్ 1న మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** ముస్లింలకు పవిత్రమైన మిలాద్ ఉన్ నబీ వేడుకలకు సంబంధించిన ఊరేగింపు అక్టోబర్ ఒకటవ తేదీన నిర్వహించేందుకు ముస్లిం మత పెద్దలు నిర్ణయించారు. వాస్తవానికి ఈ నెల 28వ తేదీనే ఈ వేడుకలతో పాటు ఊరేగింపు నిర్వహించాల్సి వుంది. అయితే ఆ రోజున గణేష్ నిమజ్జనం వుండడంతో దీనిని వాయిదా వేసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ముస్లిం మత పెద్దలను కోరడం తెలిసిందే. దీనిపై వారు మంగళవారం సమావేశం నిర్వహించుకుని అక్టోబర్ ఒకటవ తేదీన దీనిని నిర్వహించుకునేందుకు నిర్ణయించారు. అక్టోబర్ ఒకటవ తేదీన మిలాద్ ఉన్ నబీ వేడుకలకు సంబంధించిన ఊరేగింపు హైదరాబాద్‌లో నిర్వహించుకునేందుకు పోలీసులు సైతం అనుమతించారు.

## రాష్ట్రంలో రెండు రోజులు మోస్తరు వర్షాలు

### ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో రెండు రోజుల పాటు ఒక మోస్తరు నుండి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణంగా ఆకాశం మేఘావృతమై తేలికపాటి వర్షం లేదా ఉదయం చినుకులు పడతాయిన పేర్కొంది. పశ్చిమం నుండి తెలంగాణ వైపు వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని స్పష్టం చేసింది. గడచిన 24 గంటల్లో నల్లగొండ, సూర్యాపేట్, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో సాధారణం కంటే 2 డిగ్రీలు ఎక్కువగా నమోదయినట్లు తెలిపింది. ఈ వేడి వాతావరణం కొద్ది రోజుల పాటు కొనసాగుతుందని స్పష్టం చేసింది. రానున్న నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు 31 డిగ్రీల నుండి 32 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. ఇదే సమయంలో రాబోయే నాలుగు రోజుల పాటు పొగ మంచు వాతావరణం ఉంటుందని పేర్కొంది. కాగా తెలంగాణలో అక్టోబరు 6 నుండి 12వ తేదీ మధ్య నైరుతి రుతుపవనాలు వీడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.



సమావేశంలో మాట్లాడుతున్న హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల

## మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నది మోడీ ప్రభుత్వమే

### బిజెపి రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్ ఈటల

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బిజెపి పార్టీ కార్యాలయాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ ఛైర్మన్ ఈటేల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు లతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అని అన్నారు. ఏ ప్రభుత్వంతోని కాని పని ఒక మోడి ప్రభుత్వం తోనే సాధ్యమైందన్నారు. కేసీఆర్ తెలంగాణ కాపలదారుడే తప్ప యాజమాని కాదని, తెలంగాణ ప్రజల సొమ్ము కాజేసే అధికారం లేదన్నారు. ప్రభుత్వ భూములను అమ్మి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సర్కార్‌కు పైసలు లేవని ప్రభుత్వ భూములను అమ్మిన పైసలతోనే దళిత బంధు, బిసి బంధు, ఆసర ఫించన్లు, కళ్యాణ లక్ష్మి వంటి పంథకాలను అందిస్తుందన్నారు. 2018 లో ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు పూర్తిగా రుణమాఫి చేసిండా అని ప్రశ్నించారు. వ్యవసాయ బావుల వద్ద తొమ్మిది గంటల కరెంట్ ఇస్తూ సంబంధిత శాఖకు 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తున్నామని దొంగ లెక్కలు చెజుతున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ చేసామని చెప్పుకునే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇక నుండి లిక్కర్‌లో తెలంగాణ నంబర్ వన్ చేసామని చెప్పుకోవాలన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వానికి పన్నులు కట్టడం లేదా కేవలం సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వెల్లి ప్రజలు మాత్రమే కడుతున్నార అని ప్రశ్నించారు. హరీష్ రావు ఒక సిద్దిపేటకే మంత్రి కాదని తెలంగాణ రాష్టనికి మంత్రి అని గుర్తు చేయడం జరుగుతుందన్నారు.

# జిల్లాల వారీగా టీచర్ పోస్టుల రోస్టర్ పాయింట్ల ప్రకటన

### అగ్రభాగం మహిళలకే కేటాయింపు

### వర్టికల్ పద్ధతిలో రోస్టర్ పాయింట్ల నిర్ణయం

### నేటి నుంచి డిఎస్సీ ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, సెప్టెబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం జిల్లాల వారీగా రోస్టర్‌ను ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, లోకల్‌బాడీ పాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టులభర్తీ కోసం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం జిల్లాల వారీగా రోస్టర్‌ను విద్యాశాఖ ప్రకటించనుంది. జిల్లాల వారీగా రోస్టర్‌ను ప్రకటించడంతోపాటు.. ఎస్‌జీటీలు, స్కూల్ అసిస్టెంట్స్(ఎస్ఏ) పోస్టుల్లో మీడియం, సబ్జెక్టులు, సామాజిక వర్గాల వారీగా పోస్టుల వివరాలను కూడా పాఠశాల విద్య శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. వాస్తవంగా ఈ వివరాలను ఈ నెల 15నే వెల్లడిస్తామని విద్యాశాఖ గతంలోనే ప్రకటించినప్పటికీ.. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతుండటంతోపాటు.. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహణ పనుల్లో జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో) ఉండటంతో ఈ ప్రక్రియ ఆలస్యం అయింది. డీఈవోల నుంచి పూర్తిస్థాయిలో వివరాలు రాకపోవడంతో 4 రోజులు ఆలస్యంగా రోస్టర్‌ను ప్రకటించారు. 33 జిల్లాల వారీగా టీచర్ పోస్టులకు సంబంధించిన రోస్టర్‌ను విడుదల చేశారు. రాష్ట్రంలోని 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో మహిళలకే ఎక్కువ కేటాయింపులు చేశారు. రోస్టర్‌ను వర్టికల్ విధానంలో రూపొందించారు. ఎస్‌జీటీలో తెలుగు మీడియంకి అధిక కేటాయింపు జరిగింది. ఉర్దూ మీడియంలోనూ భారీగా కేటాయింపులు చేశారు. హైదరాబాద్ జిల్లాలో మాత్రమే ఎస్‌జీటీ ఇంగ్లీష్ మీడియం కూడా కేటాయింపులు చేశారు. స్కూల్ అసిస్టెంట్‌లో బయాలజీ, సోషల్ స్టడీస్‌లో ఎక్కువ పోస్టులు ఉన్నాయి. తెలుగు పండిట్‌లో కూడా పోస్టులు ఎక్కువగానే ఉన్నాయి.

నేటి నుంచి డీఎస్‌సీ దరఖాస్తుల స్వీకరణ

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 5089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) నోటిఫికేషన్ ఈ నెల 6న జారీ చేసిన సంగతి తెలిసిందే. నోటిఫికేషన్‌లో నేటి(బుధవారం సెప్టెంబర్ 20) నుంచి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. అక్టోబర్ 21 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(సీబీఆర్‌టీ) విధానంలో నిర్వహించనున్నారు. పరీక్షను పాత ఉమ్మడి 10 జిల్లా కేంద్రాలైన హైదరాబాద్, నల్గొండ, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, కరీంనగర్‌తోపాటు సంగారెడ్డి కేంద్రాల్లో నిర్వహించనున్నారు. పరీక్షను ఆన్‌లైన్‌లో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహిస్తారు. జులై 1, 2023 నాటికి 18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 3 సంవత్సరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెగ్యులర్ సర్వీస్ కాలం ఆధారంగా 5 సంవత్సరాల వరకు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వరకు సడలింపును కల్పించారు. పరీక్ష ఫీజును రూ. 1000గా నిర్ణయించారు. అదనంగా పరీక్షను రాయాలనుకునే వారు ప్రతి పేపర్‌కు రూ. 1000 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 5,089 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) 1739 పోస్టులు ఉండగా.. 2575 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజ్‌న పండిట్ పోస్టులు 611, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటీ) పోస్టులు 164 ఉన్నాయి.

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ ఆఫీస్ : # 3-6-666 బర్వాలె ఛాంబర్స్, స్ట్రీట్ నం. 10.
హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం.
Web:www.nationalfertilizers.com ఫోన్: 040-29701389.

**తెలంగాణలో టోకు/చిల్లర విక్రయ వ్యాపారుల నియామకం**

తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రదేశాలలో తమ ఉత్పత్తులైన యూరియా, DAP, MOP, కాంప్లెక్స్ ఎరువులు, కంపోస్ట్, విత్తనాలు, మరియు కీటక నాశకాలు/క్రిమి సంహారక మందులు వగైరాల విక్రయం నిమిత్తం టోకు/చిల్లర విక్రయ వ్యాపారుల నియామకానికి NFL దరఖాస్తు ఫారం ఆహ్వానిస్తోంది. డీలర్ల ఖాళీల వివరాలు, ఏరియా కార్యాలయం మరియు సంప్రదించవలసిన సంబంధిత వ్యక్తుల వివరాలు NFL వెబ్‌సైట్ (www.nationalfertilizers.com) లో పేర్కొనబడినవి.
హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద పూర్తిగా నింపిన డీలర్ దరఖాస్తు ఫారాలను అంగీకరించడానికి చివరి తేది: 18.10.2023 సా.5.00గం. వరకు.
సవరణ (ఏవైనా) NFL వెబ్‌సైట్‌లో మాత్రమే జారీ చేయబడును. NFL కు ఏ దరఖాస్తునయినా అంగీకారం/తిరస్కారం లేదా అన్ని దరఖాస్తు ఫారాలకు సంబంధించి అన్ని హక్కులు రిజర్వ్ అయివున్నవి.
జోనల్ మేనేజర్

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.
-డేవిడ్ హ్యూమ్
-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# చరిత్రలోకి 75 యేళ్ల పార్లమెంటు

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 75ఏళ్ల ప్రస్థానంలో నడిచిన పాతపార్లమెంటు భవనం ఇపుడు తెరమరుగవుతోంది. ఎన్నో కీలక ఘట్టాలు, కీలకమైన చర్చలు, అత్యంత ముఖ్యమైన చట్టాలను సాధించుకున్న ఈ పార్లమెంటు భవనం ఇపుడు రాజ్యాంగ సదన్‌గా మారుతోంది. సభ్యుల భావో ద్వేగాలకు, ఎన్నో చరిత్రాత్మక ఘట్టాలకు ఈభవనం వేది కగా నిలిచింది. 75 ఏళ్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఆనాడుఅద్భుత ఇంజనీరింగ్ నైపుణ్యంతో రూపొందిన ఈ భవనం స్థానంలోనే ఇపుడు కొత్త పార్లమెంటు భవనం వచ్చింది. పవిత్ర గణేశచతుర్థి సందర్భంగా ప్రారంభం అయిన ఈ కొత్తభవనంలో మొట్టమొదటి బిల్లుగా మహిళా బిల్లు చర్చకు వచ్చింది. అమృత్‌కాల్ సమయంలో పార్లమెంటరీ వ్యవస్థ ప్రస్థానం సమీక్షించు కోడానికే ఈ ప్రత్యేక సమావేశాలు కూడా ఏర్పాట య్యాయి. ప్రపంచంలో అత్యంత యువశక్తి ఉన్న ఆసి యాదేశాల్లో భారత్ ముందువరుసలో ఉంది. 2011 జనాభా లెక్కలప్రకారం 66శాతం జనాభా 35 ఏళ్లలోపు వారే కావడం విశేషం. లోక్‌సభలో ఈ యువతరం శాతం చూస్తే పూర్తిగా నిరాశేకలుగుతుంది. మొత్తం 545 మంది సభ్యులున్న ప్రస్తుత లోక్‌సభలో 35 ఏళ్లలోపు ఉన్నవారి సంఖ్య కేవలం 21మంది మాత్రమే. అక్షరా స్యత అంతంతమాత్రంగానే ఉన్న పేదరికం విలయ తాండవం చేస్తున్న సమయంలో ఏర్పడిన 1952 తొలి లోక్‌సభలో యువసభ్యుల సంఖ్య 82. ఆ రికార్డు ఇప్పటికీ అదే కొనసాగుతోంది. అంటే రానురాను చట్ట సభల్లో యువతకు ప్రాధాన్యం తగ్గుతున్నదన్నది అవ గతం అవుతోంది. ప్రపంచదేశాల్లోనే భారత్ యువజ నాభా ఉన్న దేశంగా ఆవిర్భవించినా చట్టసభల్లో యువత ప్రాతినిధ్యం గణనీయంగా పడిపోయింది. తొలి లోక్‌సభ లో ఎంపిల సగటు వయస్సు 46.5 అయితే ప్రస్తుత లోక్‌సభలో సగటు వయసు 55 ఏళ్లు అంటే వయసు రీత్యాకూడా భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. అప్పటితో పోలిస్తే పనిదినాలు కూడా తగ్గిపోయాయి. మొట్టమొదటి లోక్‌సభలో పనిదినాలు కనీసం 100 రోజులకు తగ్గ కుండా ఉన్నాయి. 1952 నుంచి 1965 వరకూ కూడా ప్రభుత్వ ఆర్డినెన్సు లు రెండంకెల సంఖ్యను దాటిపో లేదు. అయితే రెండుదశాబ్దాలుగా మాత్రం ఈ ఆర్డినెన్సు లు సంఖ్య రెట్టింపు అవుతోంది. 1980 నుంచి చూస్తే మరింతగా పెరిగాయి సంకీర్ణ ప్రభుత్వాల శకంగా మారిన 1990లలో ఈసంఖ్య మరింత పెరిగింది. 2002నుంచి 2012మధ్య కొంతమేర తగ్గినప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత సభా నిర్వహణలో అంతరాయం కారణం గా ఆర్డినెన్సులు పెరిగిపోయాయి. తొలినాళ్లలో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాలకు అత్యంతప్రాధాన్యం ఉండేది. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు అంశాలపై సభ్యు లు ప్రభుత్వాలను నిలదీసి ప్రశ్నించేవారు. కొన్ని అంశా ల్లో ప్రభుత్వాన్ని అప్రమత్తంచేసేవారు. అటువంటిది రానురాను ప్రశ్నోతరాలు, జీరో అవర్లు కూడా తగ్గిపోతు న్నాయి. ప్రశ్నోత్తరాలపై లోక్‌సభలో వెచ్చిస్తున్న పూర్తి సమయం కూడా తగ్గుతోంది. తొలిలోక్‌సభలో 15శాతం సమయం కేటాయించింది. అంటే 551 గంటల 51నిమి షాలు కేటాయించిందన్నమాట. అదే 14వ లోక్‌సభ నాటికి ఆ సమయం కాస్తా 11.4శాతానికి పడిపోయింది. పార్లమెంటరీ చరిత్రలో డిప్యూటి స్పీకర్ లేని చరిత్ర కూడా నమోదయింది. లోక్‌సభలో స్పీకర్‌ను ఎన్నుకున్న తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను కూడా ఎంపికచేసి నియమిం చడం రివాజు. అయితే ప్రస్తుత 17వ లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీగానే ఉంది. ఎవ్వరినీ ఉప సభాపతిగా ఎన్నుకోకపోవడం పార్లమెంటరీ ప్రజాస్వా మ్యవ్యవస్థకు మచ్చతెచ్చేదిగా ఉంది. కొంతలో కొంత సంతోషించాల్సి న సమయం ఏమంటే మహిళలప్రాతి నిధ్యం పెరుగుతున్నది. తొలిసభలో 22 మంది అంటే 4.41శాతం మంది మహిళా ఎంపిలుంటే ప్రస్తుత సభలో వారి సంఖ్య 78కి పెరిగింది. అంటే 14.36శాతంగా ఉంది. ఈ రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తే ఉభయ సభల్లో 33శాతం మహిళా రిజర్వేషన్లు అమలు అవు తాయి. లోక్‌సభ ఎన్నికల చరిత్రలో ఇంత పెద్దసంఖ్యలో మహిళలు ఏ సభలోనూ లేరు. మహిళలకు ఇవ్వాలని రాజకీయపార్టీలు డిమాండ్ చేస్తున్న 33శాతం రిజర్వే షన్లు అమలుకు వస్తే మరింతగా పెరిగే అవకాశం ఉంది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతనే కొత్త రిజర్వేషన్ బిల్లు అమలుకు వస్తుందనిముందే తెలిసింది. అంటే 2029 నుంచి మహిళా ప్రాతినిధ్యం చట్టసభల్లో పెరుగు తున్నదన్నమాట. మహిళల శాతంపెరుగుతున్నా ఎన్నిక ల్లో పోటీ చేసే మహిళాప్రతినిధుల సగటు కూడా పెరు గుతోంది. తొలి లోక్‌సభలో 45 మంది ఎన్నికల బరిలో నిలిస్తే 2019లోజరిగిన ఎన్నికల్లో ఏకంగా 726 మంది పోటీపడ్డారు. పాతపార్లమెంటుభవనంలో ఎన్డీయే ప్రభు త్వం అమలుకు వచ్చిన తర్వాత అత్యంత కీలకమైన బిల్లులు ఆమోదం పొందాయి. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి అధికరణం రద్దు, రెండుకేంద్రపాలిత ప్రాంతా లుగా విభజించడం, ట్రిపుల్ తలాక్ రద్దు బిల్లు, ఉమ్మడి పౌరస్మృతి సవరణ బిల్లు, ఇటీవలి కాలంలో జరిగిన ఢిల్లీ ప్రభుత్వ అధికారుల నియామకాలు, బదలీల బిల్లు అం దుకు సంబంధించిన ఆర్డినెన్స్ వంటివి కీలకంగా నిలిచా యనడంలో ఎలాంటి సందేహంలేదు. అదేవిధంగా అయోధ్య రామాలయవివాదం, బాబ్రీమసీదు విధ్వంసం వంటి అంశాలు కూడా ఎడతెరిపిలేని చర్చకు వచ్చాయనే చెప్పాలి. ఎన్నో కీలక బిల్లులు, మరెన్నో అత్యంతప్రాధా న్యమైన ఆర్డినెన్సులు అమలుకు వచ్చిన ఉభయసభల్లో సభ్యుల హాజరు మాత్రం పలచగానే ఉందని చెప్పక తప్పదు. 75 ఏళ్లపార్లమెంటరీ వ్యవస్థకు తీపిగుర్తుగా నిలిచిన ప్రస్తుత పార్లమెంటుభవనం కాలగర్భంలో కలిసి పోకుండా ఉండేందుకుగాను రాజ్యాంగసదన్‌గా స్మరిం చుకునేందుకు పెద్దలు చేసిన నిర్ణయం బహుదా ప్రశంస నీయం అని చెప్పాల్సిందే.



ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఉపాధ్యాయుడు.

స్వామి వివేకానంద



ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.

నేతాజీ

## ప్రజావాక్కు



### పోస్టులను క్రమబద్ధీకరించాలి

తెలంగాణ ప్రభుత్వంకాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసేం దుకు 26ఫిబ్రవరి 2016న జిఓ నెంబర్ 16ను తీసుకొచ్చింది. దీనికి అనుగుణంగా అసెంబ్లీలో 1,1600మంది రెగ్యులరైజేష న్‌కు అసెంబ్లీ ఆమోదించింది. కానీ 30ఏప్రిల్ 2023న తెలం గాణ రాష్ట్రసచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా 5,500 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ జిఓ నెంబర్ 38ని విడుదల చేస్తూ ఇంటర్మీడియేట్‌లో పనిచేస్తున్న 3,550 మం దికిగాను 3,093 మందిని మాత్రమే క్రమబద్ధీకరించడానికి అనుమతినిచ్చింది. గత 23ఏళ్లుగా ప్రభుత్వ కళాశాలలో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ, వా రికి ఉపాధి కల్పించే కోర్సులు బోధించేప్రభుత్వ కళాశాలలను కాపాడుతున్న తమకు, పోస్టులులేవనే కారణంతో రెగ్యులరై జేషన్ మొదటి లిస్టులో కలపకుండా వదిలేయడం జరిగిందని వారు ఆవేదన చెందుతున్నారు. ఉద్యోగాలు రెగ్యులర్ కాకపోవ డం వలన సమాజంలో తోటి అధ్యాపకుల నుంచి ఎన్నోరకాల అవమానాలు ఎదుర్కొంటున్నారు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ప్రభుత్వ బడుల్లో అల్పాహారం

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుభవార్త తెలిపింది. దసరా కానుకగా అక్టోబరు 24 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున విద్యార్థులకు ముఖ్యమంత్రిఅల్పాహార పథ కం అందించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం హర్షణీయం. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషకాహారం అందించడంతోపాటు వారికి చదువుపట్ల ఏకాగ్రతను పెంచే దిశగా ఈపథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి. ఈ పథకం ప్రారంభమైతే విద్యార్థులు ఉదయాన్నే పాఠశాలకు వచ్చిఅల్పాహారంచేసి, చక్కగా చదువుకొని పాఠశాలలోనే మధ్యా హ్నభోజనంచేసి సాయంత్రం ఇంటికి వెళ్లవచ్చు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిధులు విడుదల చేయాలి

జిల్లా పరిషత్‌లకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలి. గతంలో ఒక వెలుగు వెలిగిన జిల్లా పరిషత్‌లు ప్రస్తుతం నిధుల లేమి తో కొట్టమిట్టాడుతున్నాయి. కొత్తగాఏర్పడిన జిల్లా పరిషత్‌లకు నిధుల కొరత, ఫర్నీచర్ కొరతతో ఇబ్బందిపడుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నూతన జిల్లా పరిషత్‌లకు అధిక నిధులతోపాటు సిబ్బందిని కూడా కేటాయించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సాగర్ ఆయకట్టు కింద క్రాప్ హాలిడే

ఈ వర్షాకాలంలో కృష్ణానది ఎగువ నుండి వరద నీరు రాకపో వడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేకపోవడం డెడ్ స్టోరేజ్‌కి చేరుకోవడంతో రైతుల ఆశలు నిరాశకావడం, ఐదు జిల్లాల్లో దాదాపు పదిలక్షల ఎకరాల భూముల్లో పంటలు లేక పోవడంతో రైతులు తమపంటలకు సెలవు ప్రకటించడం ప్రభు త్వం కూడా ఆందోళన చెందవచ్చు రైతులతోసహా. ఎందుకంటే సాగర్ ఆయకట్టుకింద ఎక్కువగా వరిసాగు చేస్తారు. పంటలకు సెలవు ప్రకటించడంతో రాష్ట్రంలో వరి తగ్గి బియ్యానికి ధరలు పెరగవచ్చు. అంతేకాకుండా రైతులకు ఆదాయంపోతుంది. కూలీ లకు పని దొరకదు. రైస్ మిల్లులకు పని ఉండదు. రైతుల చేతు ల్లో డబ్బు లేకపోవడంతో అప్పులు తీర్చలేరు. కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. ఇన్ని సమస్యలతో అన్ని వర్గాలు నష్టపోతాయి. అందుచేత ప్రభుత్వం వెంటనే ప్రత్యామ్నాయ పంటలు ప్రోత్స హించాలి. విరివిగా బోరు బావులకు రైతులకు ఆర్థిక సహాయం అందించి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్రప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించా ల్సిన చేనేత సహకార సంఘాల ఎన్నికలను పూర్తిగా మరచి పోయింది. దీంతో చేనేత సంఘాలకు పాలకవర్గాలు ఉన్నాయా లేదా అనే సందేహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘాలు, మత్స్యసహకార సంఘాలు, ఇతర సంఘాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించి ఒక చేనేత విష యంలోనే నిర్లక్ష్యంప్రదర్శిస్తోంది. 2013లో ఎన్నికలు నిర్వహిం చింది. అయితే 2018సంవత్సరంలో కాల పరిమితి పూర్తయినా అప్పటి నుంచి ఇప్పటి వరకు పర్సన్ ఇంఛార్జీలనే నియమించి కార్యకలాపాలు చేస్తోంది. ఇప్పటికే చేనేత కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వం చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సదుపాయాలన్నీ ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.

-కూరపాటి శ్రావణ్, జనగామజిల్లా

### మహిళా బిల్లుకు మోక్షం కల్పించాలి

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో మహిళా బిల్లుతోపాటుగా ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరగాలి. ఇట్టి అంశాలపై సంవత్సరాలుగా పోరాటాలు జరుగుతున్నాయి. ఈ చట్టాలు అమలు అయితే చాలా మందికి మేలు జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో ఏకతాటిపై తీర్మానం చేయాలి. బిల్లుకు మోక్షం కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# జమిలి ఎన్నికలు ఆచరణకు సాధ్యమేనా?

**ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నిక లను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్ప టికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనైది సైద్ధాంతిక పరంగా ఫెడరిలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది.**



రావులపాటి సీతారాంరావు

రాజ్యాంగం ప్రకారం మనది సమాఖ్య ప్రభుత్వం (ఫెడరల్ గవర్నమెంట్). ఏకీకృత ప్రభుత్వం (యూనిటరీ గవర్నమెంట్) కాదు! అందువల్ల సమాఖ్య ప్రభుత్వంలో కొన్ని ప్రతిబంధకాలు ఎంత వద్దనుకున్నా అడ్డు తగులుతూనే ఉంటాయి. భారతదేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ అలాంటిదే! సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాల్సి న సమయంలో లోక్‌సభ ఎన్ని కలతోపాటు అన్ని రాష్ట్రాలలోని అసెంబ్లీల ఎన్నికలు జరగడం 1960 సంవత్సరం వరకు ఆనవాయితీగా ఉండేది. కానీ ఆ సంవ త్సరం చివర్లో ఒకేసారి ఎన్నికల ప్రక్రియకు అవాంతరం ఏర్ప డింది. కారణం 356 ఆర్టికల్‌ను కేంద్ర ప్రభుత్వం వాడటం వల్ల! ఈ ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభు త్వాలను సస్పెండ్ లేక డిస్‌మిస్ చేసే అధికారం ఇచ్చింది. అంతే కాదు పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో విశ్వాసం కోల్పోయిన ప్రభు త్వాలు అధికారం వదలుకోక తప్పదు. అప్పుడు తప్పనిసరిగా ప్రజలలోకి వెళ్లి (ఎన్నికల ద్వారా) అధికారం సంపాదించుకోక తప్పదు. అందువల్ల ఎంత వద్దనుకున్నా కొన్ని రాష్ట్రాలలో ఎన్ని కలు లోక్‌సభ ఎన్నికలతో కలిసి నిర్వహించే వెసులుబాటు లేని తప్పని పరిస్థితి. సార్వత్రిక ఎన్నికలు అన్ని రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికలతోపాటు కేంద్రంలోని లోక్‌సభ ఎన్నికలు జరిగే ప్రక్రియగా ప్రస్తుతం భావించలేం. ఏ ఎన్నికల దారి ఆ ఎన్నికలదే. ఆనిజాన్ని మన దేశంలోని రాజకీయ నాయకులు ఒప్పుకోక తప్పదు. జమిలి ఎన్నికల ప్రస్తావన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సమావేశాల్లో జరుగుతుందని అందరూ అనుకుంటున్న ఈ తరుణంలో ఈ జమిలి ఎన్నికల లాభనష్టాలను బేరీజు చేసుకోవాల్సి న అవసరం ఆసన్నమయింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరిగితే రెండు లాభాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. ఒకటి ఎన్ని కల ఖర్చు తగ్గుతుంది. ఎన్నికల సంరంభం రెండుసార్లు ప్రజలు అనుభవించాల్సి న అవసరం లేదు. రెండు రాజకీయ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల నుంచి లోక్‌సభ, లోక్‌సభ ఎన్నికల నుంచి అసెంబ్లీ శాశ్వతంగా ఎన్నికల కోసం ప్రచారాల్లో మునిగితేలాల్సి న అవసరం లేదు. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికల నిర్వహణే అన్న ఆలోచన ఉండదు. అంతేకాదు అయిదు సంవత్సరాలు ప్రభుత్వా లు అభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేసే సమయం పుష్కలంగా దొరుకుతుంది. జమిలి ఎన్నికలు కుదరవు అనుకొనే వారి ఆలోచనలు మరోవిధంగా ఉన్నాయి. ఎన్నికల ఖర్చును దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య ప్రక్రియను తాకట్టుపెట్టి, కిరాణ దుకాణ దారు మాదిరి లాభనష్టాలు బేరీజు వేసుకోవాల్సి న అవసరంలేదు. ఎన్నో సంక్షేమ కార్యక్రమాల పేరిట ఖర్చు చేసే క్రమంలో జమిలి ఎన్నికల ఖర్చు ఏపాటిది! అయినా అసెంబ్లీ ఏ కారణం చేతనైనా అర్థాంతరంగా రద్దయినప్పుడు అసెంబ్లీ ఎన్నికలే జరుగుతాయి కానీ ఆ రాష్ట్రానికి సంబంధించిన లోక్‌సభ సభ్యుల ఎన్నికలు జరగవు కదా! రాష్ట్రాల ఎన్నికలు ఎప్పుడు ఏవిధంగా జరుపుకో వాలన్నా కనీస స్వేచ్ఛ ఈ ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలకు దక్కక పోవడం ఫెడరల్ విలువలకే సవాలు లాంటిది! నిజానికి కేంద్రా నికి సంబంధించిన మంత్రులూ, జాతీయ రాజకీయ నాయకులు



రాష్ట్ర ఎన్నికల తతంగంలో పాల్గొంటూ వారి విలువైన సమయా న్ని, ఆర్థిక వనరులను కోల్పోవడం అవసరమా? రాష్ట్రాలలోని రాష్ట్ర నాయకులే అక్కడ జరిగే ఎన్నికల్లో పాలుపంచుకుంటే జాతీయ నాయకులు అనవసరపు శ్రమ నుంచి విముక్తులవుతారు. ఆ విషయం కేంద్రంలోని జాతీయ నాయకులు, జాతీయ పార్టీలు ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదో అర్థంకావడం లేదని జమిలి ఎన్నికలను ఒప్పుకోనివారి వాదం! కానీ కేంద్రీకృత రాజ కీయ సమీకరణాలతో రాజకీయ పార్టీలతో నడిచే మన వ్యవస్థలో ఈ విధమైన విడగొట్టే విధానం సరికాదేమో! మనది ఫెడలర్ ప్రభుత్వం అయినా ప్రధానమంత్రి దేశ రాజకీయాలలో ప్రధాన సూత్రధారి! ఒక విధంగా ప్రసిడెన్షియల్ విధానానికి దగ్గరగా మన ప్రధానమంత్రి వ్యవహారశైలి కాలక్రమేణా రూపుదిద్దుకుంది! అందు చేత భారతదేశ ఎన్నికలు ప్రధాన మంత్రి రాష్ట్రాలలో ముఖ్యపాత్ర నిర్వహించకుండా, భవిష్యత్తులో కూడా జరిగే అవకాశం కనపడ టం లేదు. జమిలి ఎన్నికలు కాదనేవారు మరోముఖ్యమైన విమర్శ చేస్తున్నారు. దాదాపు 1.4 బిలియన్ ప్రజలు ఉన్న మనదేశంలో రాష్ట్రాలలో కాని, కేంద్ర పరిధిలోని కానీ, ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం కష్టం. అంచెలంచెలుగా నిర్వహించక తప్పదు. ఒక్కసారి జమిలి ఎన్నికలు జరుపకలిగినా ప్రతిసారీ అలా నిర్వ హించగలగటం కష్టం. ఫెడరలిజం ప్రజాస్వామ్యం ఒప్పుకున్న తర్వాత జమిలి ఎన్నికల నిర్వహణ అంత తేలికయినా వ్యవహారం కాదు. సమాఖ్య ప్రభుత్వంగా రూపొందించుకొనడానికి అనేక కార ణాలు ఉన్నాయి. భిన్నత్వంలో ఏకత్వం సహజ సిద్ధమైన భారత దేశ రాజకీయ, సాంస్కృతిక, సాంఘిక, సమాజపరమైన విధానా లకు అద్దంపడుతుండటం చేతనే జమిలి ఎన్నికలు కొంచెం కష్టతర మైన ప్రక్రియగా మారింది. ప్రజాస్వామ్యపరంగా రాష్ట్రాలలోని కొన్ని అంశాలు జాతీయ వ్యవస్థలోని అంశాలలో ఇమడలేవేమో అన్న అనుమానం రాజ్యాంగం నిర్మించిన వారికి ఉండటం చేతనే ఎన్నికల ప్రక్రియలో ఈ వెసులుబాటు కలిగించినట్లయింది. ఒక విధంగా మన రాజ్యాంగం 'చెక్స్ అండ్ బాలెన్సెస్' ఉండే తరహాలో బహుళత్వాన్ని మన ఫెడరల్ ప్రభుత్వ విధానంలో అమర్చిందేమో నన్న భావన కూడా విజ్ఞులకు కలగక మానదు! పార్లమెంటులో లోక్‌సభ, రాజ్యసభ, అసెంబ్లీలో అసెంబ్లీ- కౌన్సిల్ ఏర్పరచడంతో ఎప్పటికప్పుడు అధికారాలను సమన్వయం చేసే ఏర్పాటుతోబాటు మితిమీరిన అధికారాన్ని కేంద్రీకృతం చేయడాన్ని కూడా అరికట్టగలి గింది. మన రాజ్యాంగం రికాల్-ప్లెబిసైట్ లాంటి అంశాలనుపొందు పర్చలేదు. ఎన్నికలు ఒక్కటే ప్రజలకు ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య వ్యవస్థ! ఓటింగ్ ప్రక్రియ ద్వారానే వారి ప్రతినిధులను తమను రిప్రజెంట్ చేసేందుకు పంపుతున్నారు. లోక్‌సభను రాజ్యసభ ఒకవిధంగా ఎప్పటికప్పుడు చెక్‌చేసే విధానాన్ని రాజ్యాంగం ఇచ్చిం ది. రాష్ట్రాలలోనూ, కేంద్ర పరిధిలోనూ క్రమపద్ధతిలో అవసరం మేర ఎన్నికలు జరుగుతండటం చేత 'రికాల్' అవసరం లేదన్న అభిప్రాయం కలుగుతున్నది. ఎక్కువసార్లు ప్రజలు ఎన్నికలలో పాల్గొనడం కూడా ఒకందుకు మంచిది. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగని మనస్తత్వం క్రమేపీ ప్రజలు అలవర్చుకొంటే ఎన్నికలకు మించిన ఆయుధం మరొకటి లేదు. జమిలి ఎన్నిక లను గురించి రాజకీయ నాయకులు తర్జనభర్జనలు పడుతున్నప్ప టికినీ ఆ ఎన్నికలు ఆచరణ సాధ్యం కావేమోనన్న దృక్పథం బలపడుతున్నది. అసెంబ్లీ వేరు, లోక్‌సభ వేరు అనైది సైద్ధాంతిక పరంగా ఫెడరిలిజాన్ని నిలిపే కట్టడం! దానిని అవసరానికి తగ్గట్లు వాడుకొనే అవకాశం బహు తక్కువ. జమిలి ఎన్నికలు సూత్రప్రాయంగా అంగీకరించినా ఆచరణలో ఏర్పడే ప్రతిబంధ కాలతో ఏ ఎన్నికలు ఆ ఎన్నికలే అన్న స్థితిని అంగీకరించక తప్పదు. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యమా అన్న ప్రశ్న అందుకే నిరంతరం వెంటాడుతూనే ఉంటుంది. ●

# జి20 దేశాలలో భారత్ స్థానం!


డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

జి-20 దేశాలు ప్రపంచంలో 85 శాతం జిడిపిని 75 శాతం అంతర్జాతీయ వాణిజ్యాన్ని 66.67శాతం జనా భాను కలిగి ఉన్నాయి. భారత్ ప్రపంచం ఆర్థిక వ్యవస్థలో 7.2 శాతాన్ని కలిగి జనాభాలో 17.76 శాతాన్ని అనగా జనాభా రీత్యా నెంబర్ వన్ స్థానంలో ఉంది. అయితే ఒకప్పుడు 1700 సంవత్సరంలో 27.36 శాతం జనాభాతో 24.43 జిడిపినీ కలిగి ఉన్న దేశం మనది. అయితే వలస పాలనలో 1950 నాటికి ఈ జిడిపి 4.17శాతానికి పడిపోయింది. జనాభా కూడా ప్రపంచంలో 14.11 శాతానికి తగ్గిపోయింది. ఈ రీత్యా భారత్ సాధించిన అభివృద్ధి అంతంత మాత్రమే. జి20 దేశాలైన భారత్, ఆస్ట్రేలియా, చైనా, ఇండోనేషియా, జపాన్, సౌత్‌కొరియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, రష్యా, టర్కీ యునైటెడ్ కింగ్డమ్, యూరోపియన్ యూనియన్, అర్జెంటీనా, బ్రెజిల్ మెక్సికో, కెనడా, యునైటెడ్ స్టేట్స్ సౌత్ ఆఫ్రికా, సౌదీ అరేబియా దేశాలతో పోలిస్తే భారత్ గత దశాబ్దాలుగా అధ్యయనం చేస్తే మానవ వనరుల అభివృద్ధిపరంగా, ఆయుష్ ప్రమాణం పరంగా, మోర్టాలిటీ పరంగా మొదలగు సామాజిక అభివృద్ధి అంశాలపరం గా అత్యంత దయనీయ పరిస్థితుల్లో వెనుకబడిపోతున్నది. ప్రపంచ బ్యాంకు గణాంక వివరాల ప్రకారం భారతదేశం జిడిపి రీత్యా చివరిస్థానంలో ఉంది. 1990-2021 మధ్యకాలంలో మానవ అభివృద్ధి చివరిస్థానం చేరుకున్నది. అనగా విద్య, వైద్య, జీవన ప్రమాణాల రీత్యా జి-20 దేశాలలో చివరి దేశం మనది. ముఖ్యంగా ఉద్యోగకల్పన రీత్యా శ్రామిక శక్తికి పరికల్పనలో కూడా అత్యంత తక్కువగా చివరి రెండో స్థానమైన 19వ స్థానం లో ఉంది. అనగా 15 సంవత్సరాలపైబడిన వారు శ్రామికులు గా చేస్తున్న వారి శాతం 1990లో 54.2 శాతం కాగా భారత్ అప్పుడు 18వస్థానంలో ఉండేది. 2021-22 నాటికి 19వో స్థానానికి పడిపోయింది. అంటే శ్రామికుల పనికల్పన శాతం 49.5 శాతం మాత్రమే. అంటే సగానికి సగం శ్రామిక శక్తి నిరుద్యోగంలో ఉన్నది. అంతేకాకుండా మహిళా సాధికారిక రీత్యా 1998లో 15గా ఉండగా 2022లో 18 స్థానానికి పోయింది. మహిళా రిజర్వేషన్ బిల్లును మనవారు ఎప్పటి నుంచో చేపట్టా లని అనుకుంటూనే ఉన్నారు. మహిళలు పార్లమెంటులో సభ్యు లుగా ఉండే సంఖ్యను బట్టి మన ర్యాంకు 2022 నాటికి 18వ స్థానంలో ఉంది. ఆకలితో అలమటిస్తున్న వారి రీత్యా కూడా మనదేశం అత్యంత వెనుకబడి ఉంది. ఆహార ధాన్యాలు ఉత్ప త్తిలో గణనీయంగా 7 మిలియన్ టన్నుల నుంచి 330 మిలి యన్ టన్నులకు పెరిగినప్పటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాల సరఫరా ప్రపంచంలోని ఎక్కువగా మనదేశంలో ఉన్నప్పటికీ పోషక ఆహార లోపంలో ఎక్కువగా ప్రజలు ఉన్న దేశం మనది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2022 ప్రకారం 121 దేశాలలో 107వ దేశం మనది. స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ఇన్ ద వరల్డ్ రిపోర్టు 2022 ప్రకారం ఆకలి నిలయంగా మనదేశం 224.3 మిలియన్ ప్రజలు పోషకఆహార లోపంతో అల్లాడుతున్నారు. 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలు మనదేశంలో ఆరోగ్యవం తమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవల ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. మనవాళ్లు మాత్రం భారత్ మెరిసిపోతుందని పేదరికం గణనీయంగా తగ్గిపోతున్న దని చెప్పుకుంటున్నారు. సబ్సిడీలు ఉచితాలు దేశంలో పేదరి కంతో పోరాడుతున్నాయని మర్చిపోయారు. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులలో, ఉత్పత్తులతో ప్రజలు ఉద్యోగం కల్పించి ఆదా యాలు పెంపొందించి పేదరికం తగ్గిన దాఖలాలు లేవు. ఐక్య రాజ్యసమితి ప్రకారం రోజుకి సగటున 130 రూపాయలు ఖర్చుపెట్టగలిగితే వారుపేదలు కారు. మరి ఆ పేదరికపు లెక్క లు మన దగ్గర లేవు. తలసరి ఆదాయం రీత్యా చూస్తే మనదేశం 2020లో 197 దేశాలలో 142వస్థానంలో ఉందంటే ఆశ్చర్యం వేయక మానదు. 20-24 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారని సెంటర్‌ఫర్ మానిటరింగ్ ఇండస్ ఎకానమీ తెలియచేస్తున్నది. నేడు మన ప్రధాని జి20 శిఖరాగ్ర సమావేశంలో దేశాలలో జిడిపి పెరిగితే సరిపోదు అందరితో కలిసి అభివృద్ధి జరగాలని సబ్కాసాత్ సబ్కా వికాస్ మంత్రం ప్రపంచ దేశాలకు రోల్‌మోడల్‌గా ఉండాలని ఆకాంక్షి స్తున్నారు. కావున జి-20 దేశాలలో భారత్ అగ్రస్థానానికి ఏమైనా దగ్గరిలో ఉందా అంటే లేదనే చెప్పాలి. జిడిపి రీత్యా భారత్ జి-20 దేశాలలో ఐదు శాతం కన్నా తక్కువగా ఉన్నది. తలసరి ఆదాయం మానవాభివృద్ధి సూచి, కార్మిక జనాభా ఉపాధి అవకా శాల రీత్యా ఆకలి సూచీ రీత్యా మిగతా సభ్యదేశాల కన్నా చాలా వెనుకబడి ఉంది. దేశంలో పై వాటిని సాధించగలిగితే జి-20 దేశాలలో మనదేశం ప్రముఖ దేశంగా ఉండగలదు. దేశంలో చేయవలసిన కర్తవ్యాలను మరచి గ్లోబల్ స్వప్నాలతో వెల్ఫేర్ ఆఫ్ ద వరల్డ్ అని వసుదైవ కుటుంబం అని గొప్పలు చెప్పుకుంటూపోతే సరిపోదు. మనదేశంలో అభివృద్ధి కార్యక్రమా లు ప్రజా సంక్షేమ రీత్యా ఉంటే అప్పుడు మనదేశం ప్రపంచా నికి రోల్‌మోడల్‌గా ఉంటుంది. అగ్రరాజ్యాలు అసూయపడే విధంగా 4100 కోట్ల రూపాయలకుపైగా జి-20 సమావేశాల నిర్వహణ కోసం భారత ప్రభుత్వం ఖర్చు చేసింది. ●

# ఏజెన్సీ గిరిజన విద్యకు గ్రహణం

పెనుక ప్రభాకర్


అనేక వేల సంవత్సరాల నుండి అడవులనే నివాసంగా ఏర్పరుచుకొని జీవనం సాగిస్తున్న వారిని సాధార ణంగా గిరిజనులు లేదా ఆదివాసులు అంటారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ప్రకటించిన జాతులను 342(1) కింద షెడ్యూల్ ట్రైబ్‌గా పరిగణిస్తారు. వీరికి ప్రత్యేక సంస్కృతి భాషలు, సాంప్రదాయాలు ఉంటాయి. వీరి జీవన విధానం జీవనాధారం అటవీ ప్రాంతాల్లోని భూ సంపద, వృక్ష సంపద, నీటి సంపదలపై ఆధారపడి ఉంటుంది. ఇతర వర్గ ప్రజలతో పోలిస్తే అనేక రంగాలలో వెనుకబడి ఉన్న కారణంగా ప్రభుత్వం వీరికి కొన్ని ప్రత్యేక రాజ్యాంగ సదుపాయాలు కల్పించినది. గిరి జనులు అధికంగా నివసిస్తూ అభివృద్ధికి నోచుకోని, ఆర్థిక స్థాయిలో అంతరాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి రాష్ట్రపతికి ఆమోదం కోసం ప్రభుత్వం పంపుతుంది. అలా గుర్తించిన ప్రాం తాలను పాలన కోసం ప్రత్యేకంగా రాజ్యాంగం ఐదవ షెడ్యూల్‌లో నియమాలు పొందుపరిచారు. షెడ్యూల్డ్ ప్రాంతాలను ఏజెన్సీ ప్రాంతాలుగా కూడా పిలుస్తారు. షెడ్యూల్డ్ ప్రాంతాలలో గల భూములపై బదలాయింపుల ద్వారా గిరిజనేతరులకు హక్కులు సంక్రమించవు. గిరిజనులకు మాత్రమే భూములపై ప్రత్యేక హక్కులు ఉంటాయి. ఆ హక్కులను రక్షించడానికి ప్రత్యేక చట్టాలు నిబంధనలు ఉన్నాయి. స్వాతంత్ర్యం అనంతరం 1959లో భూమి క్రమబద్ధీకరణ నిబంధనలు ప్రభుత్వం రూపొందించిన తర్వాత వాటిని సవరిస్తూ 1970లో భూ నిబంధనలు ప్రభుత్వం తీసుకు వచ్చింది. వీటి ద్వారా గిరిజనులు గిరిజనేతరుల మధ్యభూ బద లాయింపులు నిషేధించబడ్డాయి. అలాగే గిరిజనేతరుల మధ్య కూడా భూబదలాయింపులు నిషేధించబడ్డాయి. 1996లో భారత ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో స్థానిక పాలన ఉద్దేశించి ప్రత్యే కంగా పంచాయతీలు ప్రత్యేక నిబంధనల విస్తరణ చట్టం పేసా కూడా చేసింది. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 1998లో షెడ్యూల్ ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించి కొత్త చట్టాన్ని తెచ్చింది. దీని ద్వారా గ్రామ సభలకు గ్రామపంచాయతీలకు మండల ప్రజాపరిషత్‌లకు స్థానిక పాలనలో ప్రత్యేక అధికారాలు, బాధ్యతలు కల్పించబడ్డాయి. భారత రాజ్యాంగ ఆర్టికల్ 29(1) ప్రకారంగా భారతదేశ భూభాగంలో నివసిస్తున్న పౌరుల్లో ఏదైనా విభాగంలో దాని సొంత భాష లిపి లేదా సంస్కృతిని కలిగి ఉన్న భాగాన్ని రక్షించే హక్కును కలిగి ఉంటుంది. 1954 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజాపరిషత్ పాఠశాలలు పరిమితంగా అక్కడక్కడ ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో గిరిజన విద్య పరిమాణం శూన్యం. కనుక రాష్ట్రంలో గిరిజన అక్షరాస్యత 49.51 శాతం కనుక రాష్ట్రంలో ఇది దేశంలోని అతి తక్కువగా ఉందని 2011



లెక్కలు చెబుతున్నాయి. 1974-1975లో మొదలైన గిరిజన ఉపప్రణాళిక 20ఏళ్ల తర్వాత కూడా గిరిజన అభివృద్ధిలో మార్పు రాలేదని గిరిజన విద్యపై చిత్తశుద్ధి లేకపోవడమేనని 1974 తర్వాత గిరిజన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖ వారు అక్కడక్కడ పాఠశాలలు స్థాపించారు. దీనిని ఆధారం గా చేసుకొని నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 1986 సంవత్సరంలో షెడ్యూల్ ఏరియాలో షెడ్యూల్ ట్రైబ్‌లతో భాష సంస్కృతిని రక్షిం చడానికి ఆ ప్రాంతంలో భాషా ప్రావీణ్యత కలిగిన షెడ్యూల్ ట్రైబల్ అభ్యర్థులకు ఉపాధ్యాయ పోస్టులు కల్పించి అక్షరాస్యత శాతాన్ని పెంచుటకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని తెలి యచేసింది. ఆర్టికల్ 350ఏ ప్రకారంగా ప్రాథమిక దశలో మాతృ భాషలో బోధనకు సౌకర్యాలు కల్పించాలని పిల్లలకు భాషాపర మైన మైనార్టీ వర్గాలకు చెందిన విద్య, ప్రాథమిక దశలో మాతృ భాషలో బోధన కోసం తగిన సౌకర్యాలు అందించడం కోసం భారత రాజ్యాంగం ఆర్టికల్ 244(1) ఐదవ షెడ్యూల్ పేరా 5(1) ప్రకారంగా దీనికి అనుగుణంగా గవర్నర్ కేంద్ర ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం ద్వారా ఒక నోటిఫికేషన్ జారీ చేసి జీవో ఎంఎస్ నెంబర్ 275 ద్వారా నియమాలు చేపట్టారు. 1998 ఐపాడ్ నిధులతో ప్రతి గిరిజన గూడానికి గిరిజన విద్యా వికాస కేంద్రాలు జివివికే మంజూరు చేసింది, ఏజెన్సీ జీవో అను సరించి పాఠశాలకు రెండు కిలోమీటర్ల దూరంలో స్థానిక గిరిజను లతో భర్తీ చేసి వారికి తగిన శిక్షణ ప్రభుత్వమే ఇచ్చింది. అప్పుడు గిరిజనేతరులు ఈ జిఓను సుప్రీంకోర్టులో సవాలు చేయగా కోర్టు జీవో నెంబర్ 275ను 1998లో మరోమారు రద్దు చేసింది. చివ రకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని విధివిధానాలు సవరణ చేసుకొని చట్టపరమైన అడ్డంకులు రాకుండా టిపిసిని సంప్రదించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన జీవో ఎంఎస్ నెంబర్ 3ను 10 జన వరి 2000 సంవత్సరంలో జారీ చేసింది. ఐదవ షెడ్యూల్‌లోని 342(1) అధికరణ ప్రకారం 1950 జనవరి 26 నుంచి అటవీ ప్రాంతంలో స్థిరనివాసం ఉన్న గిరిజనులు మాత్రమే అర్హులు అవు తారని కాబట్టి జీవో నెంబరు 3 అనుసరించి కొన్ని పోస్టులు మంజూరు చేసింది. ఆ తర్వాత జీవో నెంబర్ 3ని కూడా గిరిజనే తరులు ట్రిబ్యునల్‌లో సవాల్ చేయగా 19 సెప్టెంబర్ 2000 రోజున జీవో ఎంఎస్ నెంబర్ 3రద్దు కాబడింది. అప్పటి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు హైకోర్టులో పిటిషన్ వేయగా తిరిగి జీవో నెంబర్ 3ని 23 నవంబర్ 2001 నుంచి పునరుద్ధ రించారు. ఆ తర్వాత 2008, 2012, 2013 డిఎస్సీలలో వంద శాతం గిరిజనులకు నియామకాలు పదోన్నతులు దక్కాయి. 21 ఏళ్ల తర్వాత జీవో నెంబర్ 3పై సుప్రీంకోర్టు ఇచ్చిన అనుకూల తీర్పు వల్ల 29 రకాల ఏజెన్సీ ఉత్తర్వులపై ప్రభావం పడింది. ఇందుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రభుత్వాలు చొరవ తీసుకొని సుప్రీంకోర్టులో రివ్యూపిటిషన్ వేసి నాలుగు ఏళ్లు అవుతున్నా ఏ తీర్పు రాకపోవడంతో రాష్ట్రాల గిరిజనులు తీవ్రంగా నష్టపోతు న్నారు. ఈ విధంగా ప్రాంతీయ గిరిజనుల భాషలో విద్యార్థులకు అందాల్సిన విద్యకు ఇక నుంచి గ్రహణం పట్టినట్లు అవుతుంది. ఇప్పటికైనా ఆయా ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఏజెన్సీ జీవోలను కాపాడవలసిన అవసరం ఉన్నది. ●

# నిఫా కేసులు తగ్గడంతో, ఆంక్షల సడలింపు

తిరువనంతపురం, సెప్టెంబరు 19: కేరళలో నిపా వైరస్‌కేసులు అదుపులోకి రావడంతో కోయ్‌కోడ్ జిల్లాలోని పలు పంచాయతీల్లో ఆంక్షలు సడలించారు. ఈ మేరకు జిల్లా విపత్తు నిర్వహణ శాఖ ప్రకటించింది. సెప్టెంబరు 16 నుంచి రాష్ట్రంలో కొత్త కేసులు నమోదు కాలేదు. హై రిస్క్ కాంటాక్ట్ లిస్టులో ఉన్న 218 మంది నమూనాలను పరీక్షించగా, నెగెటివ్ లక్షణాలు కనిపించాయని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. దీంతో జిల్లాలోని 53 వార్డులు, పంచాయతీల్లో ఆంక్షలను సడలిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఇక నుంచి కంటైన్మెంట్ జోన్ల పరిధిలో ఉన్న దుకాణాలను రాత్రి 8 గంటల వరకు తెరిచి ఉంచవచ్చు. మధ్యాహ్నం 2 గంటల వరకు బ్యాంకు సేవలు అందుబాటులో ఉంటాయి. నిపా పూర్తిగా నియంత్రణ కాకపోవడంతో కచ్చితంగా మాస్క్, సానిటైజర్లను వినియోగించాలని సూచించింది. దీంతోపాటు సామాజిక దూరం పాటించాలని ఆంక్షల్లో పేర్కొంది. కొత్త నిబంధనలు వచ్చేంత వరకు ఈ ఆంక్షలు అమలువుతాయని తెలిపింది. టెస్ట్ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నవారు, నిపా సోకిన వారు కఠినంగా ఆంక్షలను పాటించాలని పేర్కొంది. ఆరోగ్యశాఖ సూచన మేరకు క్వారంటైన్‌లో ఉండాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ ఆంక్షలు అమలవుతున్న వార్డుల ప్రతినిధులతో సమావేశం కానున్నారు. అంతేకాకుండా విద్యార్థుల ఆన్‌లైన్ తరగతులు నిర్వహణపై చర్చించేందుకు విద్యాశాఖ మంత్రి శివన్‌కుట్టి సంబంధిత అధికారులతో సమావేశం కానున్నారు.




# భూకక్ష్యను వీడి సూర్యుడి వైపు దూసుకెళుతున్న ఆదిత్య ఎల్1

## మరో 110 రోజులకు ఎల్1 కక్ష్యలోకి
## ఇస్రో 5వ ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

శ్రీహరి కోట (తడ), సెప్టెంబర్ 19 ప్రభాతవార్త: సూర్య పరిశోధనల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మొట్టమొదటిసారి ప్రయోగించిన ఆదిత్య ఎల్1 మిషన్ కీలక దశకు చేరుకుంది. మంగళవారం తెల్లవారుజామున 2 గంటలకు భూకక్ష్యను వీడి లాగ్రాంజ్-1 దిశ వైపు ఆదిత్య ఎల్1 మళ్లింది. భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఇంతకుముందు నాలుగుసార్లు ఆదిత్య ఎల్1 కక్ష్యను పెంచుకుంటూ పోయారు. ప్రస్తుతం జరిగిన 5వ కీలక ఆపరేషన్ విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. చంద్రయాన్-3 ప్రయోగంలాగే ఆదిత్య ఎల్1 కూడా దిగ్విజయం సాధిస్తుందని నమ్ముతున్నారు. లాగ్రాంజ్-1 పాయింట్‌కు ఆదిత్య ఎల్1 చేరుకున్న తర్వాత సూర్యుడిపై అసలు సిసలు పరిశోధనలు జరుగుతాయి. భూమికి 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో చేరి ఆదిత్య ఎల్1 తన పరిశోధనలు చేయనుంది. ఇప్పటికే ఆదిత్య ఎల్1 కీలకమైన శాస్త్రీయ డేటా సేకరించడం మొదలుపెట్టినట్లు ఇస్రో ఇదివరకే ప్రకటించింది. ఈ మిషన్‌లోని స్టెప్స్ పరికరానికి అమర్చిన సెన్సార్లు భూమికి 50 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉండే సుప్రా థర్మల్ ఎనర్జిటిక్ అయాన్స్ ఎలక్ట్రాన్స్‌ను కొలవడాన్ని మొదలుపెట్టాయి. భూమి చుట్టూ ఉండే కణాల ప్రవర్తనను విశ్లేషించడానికి ఈ సెన్సార్లు చేసే పరిశోధనలు ఉపయోగపడతాయని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. యూనిట్లలోని ఒకదాని ద్వారా సేకరించిన డేటా శక్తివంతమైన కణాల పర్యావరణంలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుందని చెబుతున్నారు. ఇదిలాఉంటే ఆదిత్య ఎల్1లో మొత్తం ఏడు పేలోడ్లను అమర్చి ఉన్నారు. ఇవి సూర్యుడి పొరలైన ఫోటోస్పియర్, క్రోమో స్పియర్‌తో పాటు వెలుపల ఉండే కరోనాన్ని కూడా అధ్యయనం చేయనున్నాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులతో పాటు అక్కడి వాతావరణం గురించి ఇవి శోధించనున్నాయి. మొత్తంమీద ఆదిత్య ఎల్1 విజయవంతంగా తన పయనాన్ని కొనసాగిస్తుండటంతో సూర్యుడిపై పరిశోధనలు చేసే సామర్థ్యం భారత్‌కు కూడా ఉందని మరోసారి స్పష్టం కానుంది. కాగా, ఆదిత్య ఎల్1ను శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 2న ప్రయోగించారు. అప్పటి నుంచి బెంగళూరులోని ఇస్ట్రాక్, ఇతర భూకేంద్రాల నుంచి దాన్ని నియంత్రిస్తూ గమ్యస్థానం వైపు మళ్లిస్తున్నారు.



# శివుడి గుడిలో నమాజ్ చేసిన ముస్లిం మహిళలు

లక్నో, సెప్టెంబరు 19: దేశ రాజధాని ఢిల్లీకి చెందిన 20 యేళ్ల ముస్లిం యువతి తన సవతి తల్లితో కలిసి ఆలయాన్ని సందర్శించి అక్కడే సీక్రేట్‌గా నమాజ్ చేసిన తర్వాత ఆమెను ఉత్తరప్రదేశ్‌లో అరెస్టు చేశారు. బరేలీలోని భూటా పోలీస్ స్టేషన్‌లో నేరపూరిత కుట్ర, మత మనోభావాలను దెబ్బతీయడం ఆరోపణలపై ఆమెను అరెస్టు చేశారు. యువతి, ఆమె సవతి తల్లితో పాటు స్థానికులను అరెస్టు చేసి జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఢిల్లీలో సోదరుడితో కలిసి ఉంటున్న యువతి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల బరేలీలో ఉన్న తన తండ్రిని చూసేందుకు వచ్చింది. ఔషధాలతో ఆమె వ్యాధిని నయం చేయలేకపోయింది. తర్వాత సవతి తల్లి స్థానిక దేవాలయాన్ని సందర్శించమని యువతికి సలహా ఇచ్చింది. సవతి తల్లితో కలిసి ఆ యువతి అక్కడకి వెళ్లగా గుడిలోపల ఆమె నమాజ్ చేస్తోందని గుర్తించి కొందరు విడియో చిత్రీకరించారు. గుడిలో యువతి నమాజ్ చేస్తున్న సమయంలో తీసిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై ఓ రైట్‌వింగ్ గ్రూప్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యువతితో సహా ఆమె సవతి తల్లి, స్థానికులపై కేసు నమోదు చేసినట్లు తెలిసింది. వివిధ సమూహాల మధ్య శత్రుత్వం పెంచేలా గుడిలో నమాజ్ చేశారని కొందరు ఆరోపించారు. ఇప్పటికే ఆ విడియో వైరల్ కావడంతో వివాదం ముదిరిపోయింది. మహిళలు ఆలయంలో నిలబడి ఇస్లామిక్ భంగిమలో ప్రార్థనలు చేయడాన్ని విడియోలో స్పష్టంగా చూడవచ్చు అని స్థానికులు అంటున్నారు. అలాగే రెండవ విడియో క్లిప్‌లో మహిళ తన చుట్టూ ఉన్న కొంతమందితో కలిసి శివుడి విగ్రహం ముందు నమస్కరిస్తున్నట్లు చూడవచ్చు. ఈ సంఘటనకు సంబంధించి బరేలి రూరల్ ఎస్పీ ముఖేష్ చంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ శనివారం భూటా పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసర్‌పూర్ గ్రామంలోని పురాతన శివాలయంలో ఇద్దరు మహిళలు నమాజ్ చేస్తూ కనిపించారు. ఈ మేరకు ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని వివరించారు. ఫిర్యాదుదారు రెండవ విడియోను మాకు అందించలేదు. మరిన్ని విడియోలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేసి విచారణలో వాటిని పరిశీలిస్తామని ముఖేష్ చంద్ర మిశ్రా తెలిపారు. ఈ సంఘటనపై స్పందించిన మహిళ సోదరుడు నా సోదరికి ఆరోగ్యం బాగాలేదని, మా సవతి తల్లి ఆమెను చికిత్స కోసం బరేలీకి తీసుకువెళ్లిందని చెప్పాడు. ఆమెకు వ్యాధి నయం చేయడానికి ఇది ఒక్కటే మార్గమని ఆలయంలో పూజలు చేశామని, నా సోదరి నేరస్థురాలు కాదని, ఆమెను జైలుకు పంపకూడదని, ఆమె అనారోగ్యంతో బాధపడుతోందని పోలీసులకు మనవి చేశారు. అయితే ఈ విషయంలో లోతుగా విచారణ జరుగుతోందని పోలీసు అధికారులు తెలిపారు.

# దౌత్యవేత్తలపై వేటుకు దారితీసిన ఖలిస్థాన్ నేత హత్య వివాదం



న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాది హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం ఉందని సంచలన వ్యాఖ్యలుచేసిన కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడో వెనువెంటనే అక్కడి భారత రాయబారిపై వేటువేసారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్ కూడా అందుకుధీటుగా భారత్‌లోనిసీనియర్ కెనడా దౌత్యవేత్తను బహిష్కరించింది. జస్టిన్ ట్రూడో అతకుముందు గత జూన్‌నెలలో ఖలిస్థానీ ఉగ్రవాది హత్యలో భారత ప్రమేయం ఉందని చెపుతూ అక్కడి దౌత్యవేత్తను ఐదురోజుల్లోగా దేశం వీడి వెళ్లాలని అదేశించింది. హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్య ప్రభుత్వ ఏజెంట్లు చేసిందేనని గతంలో కెనడా ప్రధాని విమర్శలుచేసారు. అయితే భారత ప్రభుత్వం వీటన్నింటినీ కొట్టిపారేసింది. అయితే కెనడా మాత్రం అక్కడి భారత రాయబార కార్యాలయంలోని సీనియర్ దౌత్యవేత్తను దేశం వీడివెళ్లాలని ఆదేశించింది. ఆ దౌత్యవేత్త పేరునుప్రకటించిన కెనడా ప్రభుత్వం దేశ విదేశాంగమంత్రి గుర్తించిన దౌత్యవేత్తగా ఉన్న వ్యక్తి భారత్‌లో రీసెర్చి అనాలిసిస్ వింగ్ చీఫ్‌గా పనిచేసినట్లు తేలడంతో ఆయన్ను బహిష్కరించారు. ఇందుకు ప్రతిగా టిట్‌ఫర్ టాట్ చర్యగా కెనడా దౌత్యవేత్తను దేశం వీడి వెళ్లాలని, భారత అంతర్గత వ్యవహారాల్లో వీరి ప్రమేయం పెరుగుతోందని, భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు విదేశాంగశాఖ హెచ్చరించింది. కెనడా పౌరుడిని మాదేశ గడ్డపై హత్యచేసేందుకు విదేశీ శక్తులప్రమేయం అనుమతించబోమని మాదేశ సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఏచర్యనయినా అనుమతించేది లేదని ప్రధాని ట్రూడో పార్లమెంటు అత్యవసర సమావేశంలో ప్రకటించారు. అయితే భారత ప్రభుత్వం మాత్రం కెనడాప్రధాని ఆరోపణలను పూర్తిగా ఖండించింది. ఖలిస్తానీ ఉగ్రవాదులు, హింసావాదుల ప్రాబల్యం నుంచి పక్క దారిపట్టించేందుకే ఇటువంటి ఆరోపణలుచేస్తున్నట్లు భారత్ ఖండించింది. ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ అధిపతి, కెనడాలోని సిక్స్ ఫర్ జస్టిస్ విభాగానికి అధిపతిగా కూడా ఉన్నాడు. గుర్తుతెలియని దుండగులు ఆతడిని సర్రే గురుద్వారా సమీపంలో హత్యచేసారు. నిజ్జర్ పంజాబ్‌లోని జలంధర్ ప్రాంతానికి చెందినవాడు కాగా 1997లోనే కెనడాకు వెళ్లిపోయారు. గత జులైలోనే భారత ఉగ్రనిరోధక సంస్థ ఆతనిపై పదిలక్షల రివార్డునుప్రకటించింది. పంజాబ్‌లోని జలంధర్‌లో ఒక హిందూ మతబోధకుడిని హత్యచేసినందుకుగాను ఆయనకోసం గాలిస్తోంది. కెనడాలోని భారత్ కమిషనలలో పనిచేస్తున్న సిబ్బందిపై దాడులను కూడా ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది.

# లష్కరే కమాండర్‌ను మట్టుపెట్టిన సైన్యం 7 రోజుల సుదీర్ఘ ఎన్‌కౌంటర్‌కు ముగింపు

శ్రీనగర్, సెప్టెంబరు 19: జమ్ముకశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్రమూకలకు మధ్య ఏడురోజులుగా జరుగుతున్న ఎన్‌కౌంటర్ కొలిక్కి వచ్చింది. లష్కరే తొయిబా కమాండర్ ఉజైర్‌ఖాన్‌ను హతమార్చడంతో ఈ ఎన్‌కౌంటర్ ముగిసింది. అతడిని మట్టుపెట్టిన విషయాన్ని ఎడిజిపి పోలీస్ విజయ్‌కుమార్ ధృవీకరించారు. ఇప్పటికీ గాలింపు కొనసాగుతోందని, ప్రజలు అటువైపుగా వెళ్లవద్దని కోరారు. కాల్పులు ముగిసిన తర్వాత భద్రతా సిబ్బంది రెండు మృతదేహాలు, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ రెండు మృతదేహాల్లో ఒకటి ఉజైర్ ఖాన్‌ది అని తెలిపారు. అనంతనాగ్ జిల్లాలోని కొకెర్‌నాగ్ ప్రాంతంలో దాక్కున్న ముష్కరులను ఏరివేసేందుకు భద్రతాసిబ్బంది వేట మొదలుపెట్టారు. ఓ రహస్య ప్రాంతంలో వారు నక్కి ఉన్నట్లు సమాచారం అందింది. దీంతో కర్నల్ మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని బృందం అక్కడకు వెళ్లి దాడి మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. తూటాలు తగలడంతో కర్నల్ మన్‌ప్రీత్‌సింగ్‌తో పాటు మేజర్ ఆశిష్ ధోనక్, జమ్ముకశ్మీర్ పోలీసు విభాగానికి చెందిన డిఎస్పీ హుమయూన్ భట్‌లు అమరులయ్యారు. అదే ఘటనలో ఓ జవాన్ ఆచూకీ గల్లంతయింది. సెప్టెంబర్ 18 ఆ జవాను భౌతికకాయాన్ని పోలీసులు గుర్తించారు. అతడు పంజాబ్‌కు చెందిన సిపాయి ప్రదీప్‌కుమర్ అని అధికారులు తెలిపారు. గత దశాబ్దకాలంలో సుదీర్ఘంగా జరిగిన ఎన్‌కౌంటర్ ఇదేనని తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఉజైర్ అనంతనాగ్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. అతడు 26 జులై 2022 నుంచి ఆచూకీ లేదని తెలుస్తోంది. లష్కరే కమాండర్‌గా ఉన్న అతడి కథ ఈ రోజుతో ముగిసిపోయింది.



# ఉక్రెయిన్‌కు మేం ఆయుధాలు అమ్మడంలేదు: పాకిస్థాన్

ఇస్లామాబాద్, సెప్టెంబరు 19: పాకిస్థాన్ ఐఎంఎఫ్ ప్యాకేజీ పొందేందుకు ఏకంగా ఉక్రెయిన్‌కు ఆయుధాలను సరఫరా చేస్తోందనే నివేదికలు వెలువడుతున్నాయి. అయితే ఈ నివేదికలను పాక్ విదేశాంగ శాఖ కార్యాలయం తోసిపుచ్చింది. ఈ మేరకు కార్యాలయ ప్రతినిధి ముంతాజ్ జారా బలోచ్ మాట్లాడుతూ, అటువంటి ఆరోపణలు పూర్తిగా ఆధార రహితమని, అభూత కల్పనలని ఖండించారు. ఓ నివేదిక అమెరికా సాయంతో ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజీ పొందేందుకు పాకిస్థాన్ రహస్యంగా ఉక్రెయిన్‌కు ఆయుధాలు విక్రయిస్తోందని పేర్కొంది. అమెరికా ఒత్తిడితోనే పాకిస్థాన్ ఈ సంక్షోభంలో తలదూర్చిందని వెల్లడించింది. దాదాపు యేడాది నుంచి క్రెమ్లిన్, వైట్‌హౌస్ మధ్య సమతౌల్యం పాటించేందుకు యత్నిస్తున్న సమయంలో ఈ నివేదిక బయటకు రావడం ఇస్లామాబాద్‌కు తలనొప్పిగా మారింది. 'కష్టతరమైన ఆర్థిక సంస్కరణల కోసం ఐఎంఎఫ్‌తో చర్చలు విజయవంతంగా జరిగాయి. దీనికి వేరే కోణాలు ఆపాదించడం తగదు. రెండు దేశాల మధ్య సంక్షోభం విషయంలో పాకిస్థాన్ తటస్థ వైఖరిని బలంగా పాటిస్తోంది. ఎవరికీ ఆయుధాలు, మందుగుండు అందించడంలేదు. కఠినమైన ఎండ్ యూజర్ సమాచారం లభించాకే పాక్ ఆయుదాలు సరఫరా చేస్తుంది' అని డాన్ పత్రిక వద్ద ముంతాజ్ వివరణ ఇచ్చారు. ఈ యేడాది జులైలో ఉక్రెయిన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి దిమిత్రి కులేబ పాక్‌లో పర్యటించిన సమయంలో కూడా ఇటువంటి ప్రచారమే జరిగింది. కానీ అప్పట్లో ఆయన వాటిని తోసిపుచ్చారు. తమ మధ్య ఆయుధ పంపిణీ ఒప్పందంన లేదని వివరణ ఇచ్చారు.



# కెనడా విషయంలో ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19: కెనడా విషయంలో భారత ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు తెలిపింది. కాంగ్రెస్ నేత జైరాం రమేష్ తన ఎక్స్ అకౌంట్లో ఈ విషయాన్నీ స్పష్టం చేస్తూ దేశ ప్రయోజనాలే ముఖ్యమని, ముఖ్యంగా ఉగ్రవాదంపై భారతదేశం ఎప్పుడూ రాజీపడదని రాశారు. భారతదేశం తీవ్రవాదిగా ముద్రవేసిన ఖలిస్థాన్ మద్దతుదారుడు హార్దీప్ సింగ్ నిజ్జర్ విషయంలో కెనడా వైఖరిపై భారత్ దీటుగా స్పందించింది. కెనడాలోని భారత దౌత్యాధికారిని బహిష్కరించిన నేపథ్యంలో భారత్‌లోని కెనడా హైకమిషనర్‌ని కూడా బహిష్కరించి ఐదు రోజుల్లో దేశాన్ని విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశాలు జారీచేసింది. కానీ కెనడా ప్రధాని తన రాజకీయ ప్రయోజనాల కోసం భారత్‌పై నిందలు వేస్తున్నారని వాస్తవానికి కెనడా ప్రభుత్వం ఖలిస్థాన్ ఉగ్రవాదాన్ని అణచడంలో విఫలమైందని ఫలితంగా ఖలిస్తానీ మద్దతుదారులు కెనడాలో ఉంటూనే భారత్‌లో హింసాకాండలకు పాల్పడుతున్నారని భారత ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి. ఈ విషయంలో భారత ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనదేశం చేస్తున్న పోరాటంలో ఎలాంటి రాజీఉండకూడదని,య ఈ విషయాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ విశ్వసిస్తోందని, ముఖ్యంగా ఉగ్రవాదం భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు ముప్పు కలిగిస్తుంది కాబట్టి దేశ ప్రయోజనాలకే ఎప్పుడూ ప్రాధాన్యతనివ్వాలి' అని రాశారు. ఈ యేడాది జూన్‌లో కెనడాలోని సర్రే ప్రాంతంలో గురుద్వారా ముఖద్వారాం వద్ద ఖలిస్థానీ తీవ్రవాది హార్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురయ్యాడు. బ్రిటిష్ కొలంబియా ప్రావిన్సు ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు కొంతమంది నిజ్జర్‌ను విచక్షణారహితంగా కాల్చి చంపారు. ఈ హత్య తర్వాత ఖలిస్థాన్ వేర్పాటువాదులు భారతదేశంపై విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తున్నారు. ఖలిస్థాన్ ఏర్పాటువాదంపైనా,

భారత వ్యతిరేక కార్యకలాపాలపైనా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం అనేకమార్లు కెనడా ప్రభుత్వాన్ని కోరినా ప్రయోజనం లేకపోయింది. చివరకు జి20 సదస్సు సమయంలో కూడా కెనడా ప్రధానికి భారత ప్రధాని ఈ విషయంపై మందలించారు.

దాని పర్యవసానమే భారత దౌత్యాధికారి బహిష్కరణ. భారత ప్రభుత్వం కూడా దీటుగా స్పందించడంతో కెనడా ఇరకాటంలో పడింది.

# అనర్హత పిటిషన్లపై జాప్యం చేసే ఉద్దేశం లేదు :మహారాష్ట్ర స్పీకర్ నర్వేకర్

ముంబయి, సెప్టెంబరు 19: మహారాష్ట్ర షిండేవర్గం ఎమ్మెల్యేలపై థాకరే వర్గం దాఖలుచేసిన ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకునేందుకు ఆ పిటిషన్లను పరిశీలించేందుకు సుప్రీం గడువు ఇవ్వడంతో స్పీకర్ రాహుల్ నర్వేకర్ వీటిపై స్పందించారు. మహారాష్ట్ర ఫిర్యాదుల అనర్హత పిటిషన్లను జాప్యంచేసే ఉద్దేశ్యం లేదని, అయితే ఎవ్వరికీ అన్యాయం జరక్కుండగా పరిశీలనచేయడమే తన విధి అని పేర్కొన్నారు. ఈ అనర్హత పిటిషన్లపై తన విచారణ పరిశీలనచేసేందుకు వారంరోజుల్లోపు సుప్రీంకు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షాఇండే ఆయన వర్గం ఎమ్మెల్యేలపై ధాకరే వర్గీయులు అనర్హత పిటిషన్లు దాఖలుచేసిన సంగతి తెలిసిందే. అయితేసుప్రీం వ్యాఖ్యలపట్ల తనకు అంతగా అవగాహన లేదని, అయితే జాప్యం చేయాలన్న ఉద్దేశ్యం తనకు లేదని, అలాగే హడావిడిగా నిర్ణయాన్ని ప్రకటించి ఎవరికైనా అన్యాయం చేయడం తనకు నచ్చదని అన్నారు. నిర్ణీత గడువులోపు పిటిషన్లపై తన అభిప్రాయం చెప్పాలని సుప్రీం చేసిన వ్యాఖ్యలపై స్పీకర్ స్పందిస్తూ సాధ్యమైనంత త్వరగానే ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకుంటామని, అయితే అందుకు రాజ్యాంగపరంగా ఉన్న నియమనిబంధనలకు లోబడి ఉంటుందని స్పీకర్ అన్నారు. తనకు సుప్రీం కోర్టు ఉత్తర్వుల కాపీ అందలేదని, కోర్టులో ఏంజరిగిందన్నది తనకు సమాచారం రాలేదని, ఉత్తర్వుల్లోని వివరాలు కూడా తనకు తెలియదని, కోర్టు ఉత్తర్వులు అందిన తర్వాత మాత్రమే తాను స్పందించగలనని నర్వేకర్ అన్నారు. స్పీకర్ హోదాలో తాను చేయదగినదంతా చేస్తానని చెపుతూ ఎన్ని పిటిషన్లు అందాయన్న అంశాన్ని దాటవేసారు.



# లంచం పంపకాలపై గొడవ నడిరోడ్డుపై కొట్టుకున్న బీహార్ పోలీసులు

బీహార్, సెప్టెంబరు 19: జనాల వద్ద నుంచి వసూలు చేసిన లంచం పంపకాల విషయంలో ఇద్దరు పోలీసుల మధ్య వివాదం చోటు చేసుకుంది. బీహార్‌లోని నలంద జిల్లాలో ఈ ఘటన జరిగింది. మాటామాటా పెరగడంతో హైవేపైనే తమ వాహనాన్ని ఆపి ఇద్దరూ కిందకు దిగారు. ఆపై రోడ్డుపైనే ఒకరినొకరు కొట్టుకున్నారు. చొక్కాలు పట్టుకుని మరీ పోలీసులు కొట్టుకుంటుండడంతో హైవేపైన వెళుతున్న వాహనదారులు కూడా ఆగి చోద్యం చూశారు. చుట్టూ గుమిగూడిన వాళ్లు వారిస్తున్నా పోలీసులు వినిపించుకోలేదు. ఒకరేమో వాహనంలోని లాఠీని తీసుకొచ్చి కొట్టేందుకు ప్రయత్నించగా, మరో పోలీసు ఆ పక్కనే ఉన్న చెట్టు కొమ్మను విరిచి దాడికి ప్రయత్నించాడు. ఇదంతా అక్కడున్న వారు తమ మొబైల్స్‌లో చిత్రించి సోషల్ మీడియాలో పెట్టడంతో అదికాస్తా వైరల్‌గా మారింది. పోలీసుల ప్రవర్తనపై నెటిజర్లు మండిపడుతూ కామెంట్లు పెడుతున్నారు. సోషల్ మీడియా ద్వారా విషయం బయటకు రావడంతో బీహార్ పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. రోడ్డు మీద కొట్టుకున్న ఆ పోలీసులు ఇద్దరిపైనా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే వారిద్దరినీ పోలీస్ సెంటర్‌కు పలిపించామని, విచారణ జరిపి ఇద్దరిపైనా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే ఆ పోలీసులు ఇద్దరినీ వెంటనే సస్పెండ్ చేయాలని కొంతమంది నెటిజన్లు డిమాండ్ చేస్తుండగా, మరికొందరు మాత్రం వారిద్దరినీ శాశ్వతంగా ఉద్యోగాల నుంచి తొలగించాలని అంటున్నారు. మరో యూజర్ మాత్రం బీహార్ పోలీసులకు ఇలాంటి వారి వల్లే చెడ్డపేరు వస్తోందని విమర్శించాడు.




# అదృశ్యమైన ఫైటర్ జెట్ విమాన శకలాలు గుర్తింపు

వాషింగ్టన్, సెప్టెంబరు 19: అమెరికాలోని సౌత్ కరోలినాలో సోమవారం కూలిపోయిన ఎఫ్-35బి ఫైటర్ జెట్ నుంచి శిథిలాలను కనుగొన్నట్లు యుఎస్ మిలిటరీ తెలిపింది. ఎఫ్-35బి లైట్నింగ్ ఈ ఫైటర్ జెట్ వందల కోట్ల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. ఆదివారం సౌత్ కరోలినాలోని బ్యూఫోర్ట్ ఎయిర్‌స్టేషన్ నుంచి బయల్దేరిన ఫైటర్ జెట్ సడెన్‌గా కనిపించకుండా పోయింది. తప్పిపోయిన ఈ మల్టీ మిలియన్ డాలర్ల విమానాన్ని కనుగొనడంలో సాయం చేయాలని అమెరికా మిలిటరీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీంతో అధికారులపై విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు విలియమ్స్ బర్గ్ కౌంటీలోని స్టకీకి సమీపంలోని అడవులపై ఫైటర్ జెట్ వెళ్లినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ సైట్‌లు పేర్కొన్నాయి. అధికారులు గాలింపు చేపట్టగా, విమానం శకలాలను గుర్తించారు. అయితే ఫైటర్ జెట్ కూలిపోవడానికి ముందే అందులోని పైలట్ పారాషూట్ కిందికి దూకినట్లు అధికారులు తెలిపారు.

అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగానే ఫైటర్ జెట్ శకలాలను గుర్తించినట్లు పేర్కొన్నారు. కరాగా ఈ ఫైటర్ జెట్ విమానం చాలా ఆధునాతన టెక్నాలజీతో రూపొందించారు. ఇందులో అధునాతన ఫీచర్లు. రాడార్ గుర్తించకుండా ఉండే వ్యవస్థలు ఉన్నాయి. ఫైటర్ జెట్ తప్పిపోవడంపై విమర్శలు వచ్చాయి.

# ఆస్ట్రేలియా ఆసుపత్రి నుంచి 5 వేల కోట్ల పరిహారం కోరిన ఎన్నారై, కోర్టులో చుక్కెదురు

మెల్‌బోర్న్, సెప్టెంబరు 19: భార్య సిజేరియన్ ఆపరేషన్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు తనను ప్రోత్సహించి మానసిక వ్యాధి బారిన పడేలా చేసిన ఆస్ట్రేలియా ఆసుపత్రిపై ఓ ఎన్నారై కేసు వేశారు. తనకు పరిహారం కింద రూ.5వేల కోట్లు చెల్లించాలంటూ రాయల్ విమెన్స్ ఆసుపత్రిని అనిల్ కొప్పుల డిమాండ్ చేశారు. అయితే న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను తాజాగా కొట్టేసింది. 2018లో ఆ ఆసుపత్రిలో అనిల్ భార్యకు సిజేరియన్ ఆపరేషన్ జరిగింది. ఈ సందర్భంగా రక్త మాంసాలు, అంతర్గత అవయవాలు వీక్షించిన తాను సైకోసిస్ బారిన పడ్డానని అనిల్ చెప్పుకొచ్చారు. ఆ తరువాత కాపురం కూలిపోయిందని ఆరోపించారు. ఆసుపత్రి తన విధి నిర్వహణలో విఫలమైందని తన మానసిక ఆరోగ్యం దెబ్బతినేలా చేసిందన ఆరోపిస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అనిల్‌కొప్పుల ఆరోపణలను విక్టోరియా రాష్ట్ర సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఆయన వ్యవస్థను దుర్వినియోగం పరిచాడని అభిప్రాయపడింది. ఆసుపత్రి చర్య కారణంగా పిటిషనర్‌కు వాస్తవిక నష్టం ఏదీ వాటిల్లలేదని పేర్కొంది. పిటిషనర్ ఆర్థికంగా నష్టపోలేదని చట్టప్రకారం అతడి మానసిక గాయం తీవ్రమైనదిగా పరిగణించలేమంటూ అతడి పిటిషన్‌ను కొట్టేసింది. భార్యల ప్రసవాలను భర్తలు ప్రత్యక్షంగా వీక్షించడం పాశ్చాత్య సంస్కృతిలో ఒక భాగం. సిజేరియన్ లేదా సాధారణ డెలివరీలను భర్తలు దగ్గరుండి చూసేందుకు అక్కడి ఆసుపత్రులు అనుమతిస్తాయి. భార్య బిడ్డకు జన్మనివ్వడం ప్రత్యక్షంగా చూశాక చాలా ప్రభావితమయ్యామని అక్కడి వారుచెబుతుంటారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లుపై గతంలోనే మోడీకి రాహుల్ లేఖ: జైరాం రమేష్



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈ బిల్లు చరిత్రను ట్విటర్ వేదికగా పంచుకున్నారు. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీకి రాసిన లేఖను కూడా ఆయన షేర్ చేశారు. 2018లో రాసిన ఈ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇంతకీ ఆ లేఖలో ఏముందంటే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదించాల్సిన సమయం వచ్చింది. ఈ విషయంలో ప్రధానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది. ఆనాడు బిజెపి మద్దతుతో ఎగువసభలో బిల్లుకు ఆమోదం లభించింది. అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న అరుణ్‌జట్లీ దీనిని ఒక చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. మహిళలకు సాధికారత కల్పించే ఈ అంశంపై మనం కలిసి నిలబడదాం. రాజకీయాలకు అతీతంగా ముందుకుసాగుదాం. ఈ ముఖ్యమైన సందేశాన్ని యావత్ దేశానికి చాటి చెబుదాం అని రాహుల్ లేఖలో పేర్కొన్నారు. మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలనేది కాంగ్రెస్ చిరకాల డిమాండ్. కేంద్ర కేబినెట్ నిర్ణయాన్ని పార్టీ స్వాగతిస్తోంది. ఇందుకు సంబంధించి మిగిలిన వివరాల కోసం ఎదురు చూస్తున్నాం. రహస్యంగా కాకుండా అఃలపక్ష సమావేశంలో దీనిపై చర్చలు జరిపి ఏకాభిప్రాయం సాధించి ఉంటే బాగుండేది అని జైరాం రమేష్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిల్లుకు ఆమోదం లభించడంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఇది మాది అని సమాధానమిస్తూ పార్లమెంట్‌లోకి వెళ్లిపోయారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఇప్పటిది కాదు. ఈ బిల్లును 1996లో హెచ్‌డి దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ ప్రవేశపెట్టినప్పటికీ ఈ బిల్లు అమోదానికి నోచుకోలేదు. చివరకు ఈ బిల్లు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగులోనే ఉండిపోయిన విషయం తెలిసిందే.

# పెరూలో ఘోర రోడ్డు ప్రమాదం - 24 మంది మృతి

లీమా, సెప్టెంబరు 19: దక్షిణ అమెరికా దేశం పెరూలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. పెరూలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో దాదాపు 24 మంది మృతి చెందగా మరో 35 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. కాగా ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు కొండపై నుంచి లోయలోకి దూసుకెళ్లిన కారణంగా ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే, ఆండెస్ పర్వతాల మీదుగా హుయాన్యాయో నుంచి హువాంటా వెళ్తుండగా, అదుపు తప్పిన బస్సు ఒక్కసారిగా 200 మీటర్ల లోతులో ఉన్న లోయలో పడింది. ఈ ప్రమాదం ఘటనలో దాదాపు 24 మంది మృతి చెందగా, మరో 35 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు ఆ దేశ ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇక ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసు, ఆరోగ్య శాఖ సిబ్బంది ఘటనా స్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా, గత నెలలో కూడా ఇదే ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆనాటి ప్రమాదంలో 13 మంది చనిపోయారు. పెరూలో సరైన రోడ్డు సదుపాయాలు లేక ప్రమాదాలు జరగడం సర్వసాధారణమైంది. ఇక్కడ రాత్రిపూట, పర్వతాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# ఎంఎన్‌జె కేన్సర ఆస్పత్రిలో రోబోటిక్ సర్జికల్ సిస్టం ప్రారంభం

- రాష్ట్ర ఆవిర్భావం తర్వాతే ప్రభుత్వాస్పత్రుల్లో అధునాతన సదుపాయాలు
- రోబోటిక్ సర్జికల్ సిస్టంకు రూ.32 కోట్లు ● లాప్రోస్కోపిక్ ఎక్విప్‌మెంట్‌కు రూ.50 లక్షలు
- త్వరలో ఎంఎన్‌జె ఆస్పత్రిలో అంకాలజీ స్పెషల్ నర్సింగ్ స్కూల్ ప్రారంభం: మంత్రి హరీశ్‌రావు



రోబోటిక్ సర్జికల్ సిస్టంను ప్రారంభిస్తున్న వైద్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్(మెహిదీపట్నం), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునాత సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎం.ఎన్.జె కేన్సర్ ఆసు పత్రుల్లో రూ.32 కోట్ల 50 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఆధునాతన రోబోటిక్ సర్జికల్‌సిస్టంతో పాటు లాప్రో స్కోపిక్ ఎక్విప్‌మెంట్ ప్రారంభోత్స వానికి మంత్రి హరీశ్‌రావుతోపాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, టిఎస్‌ఎంఎస్ ఐడిసి చైర్మన్ శ్రీనివాస్, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసేన్ మెరాజ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో కేవలం 3 ఓటిలు మాత్రమే ఉండేవని అవి కూడా దాదాపుగా 60 సంవత్సరాల క్రితం నిరిమంచినవని గుర్తు చేశారు. వాటిని కొత్తగా నిర్మించాలనే ఆలోచన గత ప్రభుత్వాలకు రాకపోవడం దుర దృష్టకరమన్నారు. తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఎంఎన్‌జె ఆసుపత్రి స్వరూపం మారిందనానరు. ఎంఎన్‌జె ఆసుపత్రిలో 8 ఆధునాతన రోబోటిక్ సహా ఎనిమిది మాడ్యులర్ థియేటర్‌లను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. వీటితో ఖచ్చితత్వంతో ఆపరేషన్లు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. ఆసుపత్రిలో మరో 350 పడకలతో కొత్త బ్లాక్ ప్రారంభించుకోవడంతో మొత్తం 750పడకల ఆసుపత్రిగా దేశంలో అతిపెద్ద క్యాన్సర్ ఆసుపత్రిగా రికార్డు సృష్టించామన్నారు. ముంబైలోని టాటా క్యాన్సర్ ఆసుపత్రిలో 600 పడకలు, చెన్నైలోని అడయార్ క్యాన్సర్ ఆసుపత్రిలో 545 పడకలు, బెంగుళూర్‌లోని కిద్వాయి క్యాన్సర్ ఆసుపత్రిలో 746 పడకలు మాత్రమే ఉన్నాయని, మన ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రిలో మాత్రం 750 పడకలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎంఎన్‌జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవలు ఢిల్లీలోని ఏయిమ్స్ ద్వారా అందిస్తున్న సేవలకు సమానమన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎన్‌జె ఆసుపత్రిలో ఆంకాలజీ స్పెషల్ నర్సింగ్ స్కూల్‌ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ నాంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్, డిఎంఈ రమేష్‌రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఎంఎన్‌జె కెన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ జయలలిత, బిఆర్‌ఎస్ పార్టీ ఆసీఫ్‌నగర్ డివిజన్ అధ్యక్షులు లక్ష్మినారాయణ, వైద్యబృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవాన్ని అవమానపరిచిన ప్రధాని మోడీ

### ట్విట్టర్‌లో రాహుల్‌గాంధీ

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. తెలంగాణ అమరులను, వారి త్యాగాలను, అవహేళన చేస్తూ ప్రధాని మోడి మాట్లాడటం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని అవమానపరచడమే అన్నారు.

**మనం బిజెపిని తరిమికొడదాం: రేవంత్‌రెడ్డి**

తెలంగాణ త్యాగాల విలువ, పోరాట స్ఫూర్తిని కించపరిచేలా మోడి మాట్లాడటం ఘోరం అని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ట్వీట్ చేశారు. రాష్ట్రం ఏర్పాటు చేసి పార్టీగా తెలంగాణ గుండె చప్పుడు తెలుసుకాబట్టే రాహుల్‌గాంధీ మోడి వ్యాఖ్యలు తిప్పికొడదాం అన్నారు. మనం బిజెపి తరిమికొడదాం అన్నారు.

## సిఎం కెసిఆర్ వల్లే బుడగ జంగాలకు సముచితస్థానం

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వైభవంగా బుడగ జంగాల చైతన్య వేదిక రాష్ట్ర మహాసభలు



**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మేర్పడిన తర్వాత అన్నికులాలకు గుర్తింపు, సముచిత స్థానం కల్పించింది ముఖ్యమంత్రి కెసిఆరే నని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుడగ జంగాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన బుడగ జంగాల రాష్ట్రస్థాయి మహాసభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దయాకర్‌రావు, విశిష్ట అతిథి సాంస్కృతిక, పర్యాటక, క్రీడా శాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్, గౌరవ అతిథులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి.వినోద్ కుమార్, రాష్ట్ర బేడ బుడగ జంగాల చైతన్య వేదిక ఆల్ ఇండియా అధ్యక్షుడు డా. ఎన్.ఆర్.వెంకటేశం, టిజెఎసి అధ్యక్షుడు టి.జగదీశ్వర్, కత్తి మల్లయ్య, కె.నర్సింహ, సిరిగిరిమన్యం, చింతలగిరి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనం చేసి రాష్ట్ర మహాసభను ప్రారంభించి ప్రసంగించారు. బుడగ జంగాలను గుర్తించిన కెసిఆర్‌కు రుణపడి ఉన్నా మని, వీరి సమస్యలను సామరస్యంతో పరిష్కరించి అన్నివిధాలా కాపాడుకొనే బాధ్యత తమదేనని భరోసానిచ్చారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ బుడగ జంగాల జనాభా ప్రాతిపదిక చట్టసభల్లో అవకాశం కల్పించేలా ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఎస్సీ ఉపకులాల్లో ఉన్న రాష్ట్రంలోని బేడ బుడగ జంగాలు నేటికీ వెనుకబడి ఉండడం బాధాకరమని, మీరు కోరిన న్యాయమైన డిమాండ్లను సిఎం దృష్టికి తీసుకువెళ్లానని, మీరు ఐకమత్యంతో ఉండే హక్కులను సులభం సాధించుకోవచ్చునని బి.వినోద్‌కుమార్ స్పష్టం చేశారు.

## పక్షపాత ధోరణితో వ్యవహారిస్తోన్న జిహెచ్‌ఎంసి

### సిడబ్ల్యుసి సమావేశాల సందర్భంగా కట్టిన ఫ్లెక్సీలకు చలానాపై విహెచ్ మండిపాటు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** సిడబ్ల్యుసి సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ నేతలు కట్టిన ఫెక్సీలకు జిహెచ్‌ఎంసి నోటీసులు ఇవ్వడం దుర్మార్గం అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రాష్ట్రానికి వస్తే మా నాయకులు స్వాగతం చెప్పడం తప్పా అంటూ ప్రశ్నించారు. ఇది పూర్తి రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఫెక్సీలు కట్టడం లేదా అన్నారు. జిహెచ్‌ఎంసి పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. మాకు ఇచ్చిన ఛలానాలను వాపస్ తీసుకోవాలన్నారు. లేకపోతే జిహెచ్‌ఎంసి ముందు ధర్నా చేస్తామన్నారు. దీనిపై హైకోర్టు వెళ్తామన్నారు. మాకు అన్యాయంగా ఛలానాలు వేశారన్నారు. విజయభేరి సభ కోసం బ్యానర్లు కట్టుకుంటే రూ.5000, రూ.10వేల జరిమానాలు విధించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు రూ.2.95లక్షల జరిమానాలు వేశారన్నారు. మున్సిపాలిటీలలో డబ్బులు లేవా అన్నారు. నాంపల్లి దర్గా దగ్గర కూర్చునిఇ అడగండి, మేము డబ్బులు వేస్తామన్నారు. మంత్రులు జన్మదినోత్సవాలు, బిఆర్‌ఎస్ సభలకు పెద్ద పెద్ద కటౌట్‌లు కడితే ఎందుకు ఫైన్ వేయరన్నారు. నిజాం సరెండర్ అయిన రోజు ప్రజల మీద జరినామాలు వేసుడు ఏందన్నారు. వారం రోజుల్లో రద్దు చేయాలని, లేకపోతే కార్పోరేషన్ ముందు ధర్నా చేస్తామన్నారు. జైలుకు అయినా వెళ్తాం, ఛలనా కట్టేది లేదన్నారు. చలనా అడగడానికి వస్తే తిరబడాలన్నారు.

## హైదరాబాద్‌లో లేక్‌ఫ్రంట్ పార్కు రెడీ

### మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** నగరంలో అదిరిపోయే లేక్ ఫ్రంట్ పార్కు పర్యాటకుల కోసం సిద్ధమైంది. హుస్సేన్ జలవిహార్ సమీపంలో లేక్ ఫ్రంట్ పార్కును హెచ్‌ఎండిఎ ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దింది. లేక్ ఫ్రంట్‌పైకి వెళేలా వంతెనను నిర్మించారు. అక్కడి నుంచి హైదరాబాద్ అందాలను వీక్షించేలా బోర్డ్‌వాక్‌కు ఏర్పాట్లు చేశారు. దీనిపై మంత్రి కెటిఆర్ ట్వీట్టర్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు.

హైదరాబాద్ నడిబొడ్డున హుస్సేన్‌సాగర్ లేక్ పరిసర ప్రాంతాల్లో మరో అద్భుతమైన నిర్మాణం సిద్ధమైంది. జలవిహార్ దగ్గర లేక్ ఫ్రంట్ పార్కును హెచ్‌ఎండిఎ పది ఎకరాలలో అద్భుతంగా తీర్చిదిద్దింది. త్వరలోనే ఈ పార్కును ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**పార్కు ప్రత్యేకతలు**

మొత్తం నాలుగు ఎలివేటెడ్ వాక్‌వేలు ఉన్నాయి. ఒక్కొక్కటి 110 పొడువుతో ఉన్నాయి. 4లక్షల మొక్కలతో ప్రత్యేంగా డిజైన్ చేశారు. వీటిని ప్రత్యేకంగా బార్‌కోడ్‌లతో మొదటి సారిగా డిజైన్ చేశారు. 25 సంవత్సరాల వయస్సు ఉన్న 22 చెట్లను విజయవంతంగా ట్రాన్స్‌ప్లాంటెడ్ చేశారు. అంతేకుండా 40 రకాల ప్లాంట్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. లేక్‌ప్లాంట్ పార్కు కోసం రూ.22కోట్లు సివిల్ పనులను కేటాయించడగా, రూ.4.65కోట్లు లాండ్ స్కేప్, గ్రీనరి కోసం ఏర్పాటు చేశారు. ఈ పార్కును మంత్రి కెటిఆర్ త్వరలోనే ప్రారంభించనున్నారు. ఉదయం 5.30గంటల నుంచి రాత్రి 11.30గంటల వరకు పార్కు తెరిచి ఉంటుందని, పిల్లలకు రూ.10లు, పెద్దలకు రూ.50 రూపాయలు ఉండగా, మార్నింగ్ వాకర్స్ కోసం రూ.100లు చెల్లించాల్సి ఉంటుంది.

## మహిళా రిజర్వేషన్ అమలులో ప్రధానికి చిత్తశుద్ధి లేదు

### కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మహిళా రిజర్వేషన్ అమలు విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడికి చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మహిళా ఓటర్ల శాతమే ఎక్కువ ఉందని, అందుకే మహిళా లోకాన్ని మభ్యపెట్టేందుకు మోడి జిమ్మిక్కు చేస్తున్నారన్నారు. మహిళా లోక మోడిని ఎప్పటికీ క్షమించదన్నారు. మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన వాళ్ల మీద చర్యలు తీసుకోలేదని మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ మహిళా లోకాన్ని ఉద్దరిస్తది అనుకోవడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పాసైనా అమలు చేసేందుకు జనాభా గణన అవసరం అన్నారు. ఈ విషయం తెలిసి కూడా జనాభా గణన చేపట్టకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు అనే పేరుతో కొత్త నాటకానికి మోడి తెరలేపారన్నారు. 2030లో చేపట్టే జనగణన ఆధారంగా మహిళా రిజర్వేషన్ అమలు చేసే ఉద్దేశ్యం ఉన్నప్పుడు ముందుగా జనగణన చేపట్టి ఉండాల్సిందన్నారు. మోడీ మాయమాటలను ఎవరూ నమ్మరని, రాబోయే ఎన్నికల్లో మహిళాలోకం ఆగ్రహానికి మోడీ గురికాకతప్పదన్నారు.

## మహిళా బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** చట్ట సభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలుపాలని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. మహిళా అభ్యున్నతికి మోడి ప్రభుత్వ ఎన్నో పథకాలు తీసుకుని వచ్చిందన్నారు. బిల్లును వ్యతిరేకించిన వారికి రానున్న రోజుల్లో రాజకీయంగా పుట్టగతులు ఉండవన్నారు. బిఆర్‌ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే నరేంద్రమోడి తెచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలన్నారు. బిఆర్‌ఎసన పార్టీ చెప్పే దానికి చేసే దానికి పొంతన ఉండదన్నారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసే బిఆర్‌ఎస్ మహిళల కోసం ఎన్ని సీట్లు కేటాయించిందో ప్రజలకు తెలుసునన్నారు. కెసిఆర్ మొదటి కేబినెట్‌లో కనీసం ఒక్క మహిళా మంత్రి కూడా లేరన్నారు. మీరు మహిళా బిల్లు మా పోరాటం వల్లే అని చెప్పుకోవడం హాస్యాస్పదం అన్నారు. గతంలో యుపిఏ హయాంలో బిల్లును ప్రవేశపెట్టినప్పుడు దాని మిత్రపక్షాలే ఈ బిల్లును అడ్డుకున్నారయన్నారు. రాజ్యసభలో ఏఐసిసి అధినేత మల్లిఖర్చున ఖర్గే మాటలు కాంగ్రెస్ చిత్తశుద్ధి ఏమిటో నిరూపిస్తుందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లు తప్పకుండా ఆమోదం పొందుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు.

## కేంద్రంలో మోడీ, తెలంగాణలో కెసిఆర్‌ది అవినీతి పాలన

### కాంగ్రెస్ గ్యారెంటీ పథకాలతో బిజెపి, బిఆర్‌ఎస్‌కు వణుకు

### పంజాబ్ పిసిసి అధ్యక్షుడు అమరేందర్‌సింగ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకంలో సిఎం కెసిఆర్ పెద్ద మొత్తంలో డబ్బులు దోచుకున్నారని పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు అమరేందర్‌సింగ్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం టీపీసీసీ అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ, పీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, టీసీపీ చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి) తదితరులతో కలిసి 28వ వార్డు ముర్షద్‌గడ్డలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, తెలంగాణలో సిఎం కెసిఅర్ అవినీతి పాలన కొనసాగిస్తున్నారని అరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఏర్పాటు చేసిన విషయం మరిచిపోవద్దన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో బిజెపి, బిఅర్‌ఎస్‌లో వణుకు ప్రారంభమైందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఅర్ కుటుంబం మాత్రమే బాగుపడింది తప్ప ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. కార్యక్రమం లో పార్టీ నాయకులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్మల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మీడియా మాట్లాడుతున్న పంజాబ్ పిసిసి అధ్యక్షుడు అమరేందర్‌సింగ్

**ప్రధాని మోడీ ప్రసంగంలో వక్రీకరణ: మాజీ మంత్రి పొన్నాల**

భారతదేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర కీలకం అని, కానీ ప్రధానమంత్రి నరేంద్రమోడి తన ప్రసంగంలో పూర్తి వక్రీకరణ కనపడుతుందని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య తరువాత మరొకొత్త భవన్‌లోకి పార్లమెంటులోకి వెళ్లే సమయాన్ని ఒక చారిత్రక ఘట్టంగా చూశామన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మోడి ప్రభుత్వ ఎంతో ప్రగతిని సాధించిందని చెప్పుకోవడం సరికాదన్నారు. ఏ అంశంపైనా అయినా నేను చర్చకు సిద్ధమన్నారు. 2014లో 6.77 వృద్ధి రేటు ఉంటే ప్రస్తుతం 5.3శాతం ఉందన్నారు. దేశంలో చంద్రయాన్ కంటే ముందు ప్రయోగాలకు ముందు మంగల్‌యాన్ ప్రయోగం ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుర్దీప్‌సింగ్ సఫల్

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### సిడబ్ల్యుసి సభ్యుడు గుర్దీప్‌సింగ్ సఫల్

**సంగారెడ్డి బ్యూరో సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రజల ఆశయాలు,ఆకాంక్షలు, వారి స్వప్నాలను సాధ్యం చేయడం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్య మవుతుందని కాంగ్రెస్ వర్కింగ్ కమీటి సభ్యులు గుర్దీప్‌సింగ్ సఫల్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి, ఏఐసిసి సభ్యులు జె.కుసుమ కుమార్‌లతో కలిసి ఆయన మాట్లాడారు.విజయభేరి సందర్బంగా ఇచ్చిన 6గ్యారంటి కార్డుల హామీలను తెలంగాణ రాష్ట్రంలో ఆమలుచేసి చూపుతామని అన్నారు. ఇప్పటికే, చత్తీస్‌ఘడ్, కర్ణాటక,రాజాస్తాన్ రాష్ట్రాలలో పార్టీఇచ్చిన హామీలను ఆమలు చేశామని గుర్తుశారు.గృహలక్ష్మి పథకంతో మహిళలకు నెలకు 2500వందలు నగదు,రాష్ట్రరోడ్డు రవాణసంస్థ బస్సులలో రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణ సౌకర్యం,అర్హులైన పేదలకు ఇంటిస్థలం,ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణం కోరకు 5లక్షలు ఆర్థిక సహాయం,యువవికాసం పథకం ద్వారా పేదపిల్లల విదేశి చదువులకు 5లక్షల విధ్యా భరోసాకార్డు,రైతు భరోసా పథకంతో రైతులకు పంటసహాయం ద్వారా 15వేల,కౌలురైతులకు 12వేల ఆర్థిక సహాయం,10లక్షల ఉచిత వైద్యసౌకర్యం,పెన్షన్ 4వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గృహజ్యోతి పథకం ద్వారా 200యూనిట్లు విధ్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రంలోని ప్రతిమండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాలలు ఏర్పాటు చేస్తామని అన్నారు.వరి మద్దతుధరపై 500 రుపాయాలు బోనస్ ఇస్తామని అన్నారు.మతవిద్వేషాలతో మతరాజకీయాలతో బిజెపి, రాజకీయ లబ్ధి పొందుతుందని విమర్శించారు. బిఆర్‌ఎస్,బిజెపి, ఎంఐఎంలు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాకుండా, లోపాయికారి ఒప్పందాలతో పనిచేస్తూన్నాయని ఆరోపించారు.బిఆర్‌ఎస్ హాయంలో కెసిఆర్ కుటుంభం లాభపడిందని,బిజెపి పాలనలో ప్రధాని మిత్రులు ప్రయోజనం పోందారని అరోపించారు. తెలంగాణ ప్రభుత్వ హాయంలో రాష్ట్రంలో 8వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటి కార్డుల హామీని వందరోజుల్లో ఆమలుచేస్తామని గుర్తుచేశారు. పథకాల ఆమలుతీరును గణాంకాలతో సహా ప్రజలకు వివరిస్తామని అన్నారు.

## మహిళా బిల్లుపై కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ద్వంద్వ విధానాలు సరికాదు

● బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు ద్వంద్వ విధానాలను మానుకోవాలని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ సూచించారు. ఈ మేరకు మంగళవారం ఒకన ప్రకటన విడుదల చేశారు. పార్టీలు రాబోయే ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కేటాయించి, ఆయా పార్టీలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం పట్ల సంతోషంగా ఉందన్నారు. నఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడికి దన్యవాదాలు తెలిపారు. మహిళా బిల్లు విషయంలో బిజెపికి ఉన్న చిత్తశుద్దికి ఇది నిదర్శనం అన్నారు. మహిళకు రిజర్వేషన్లు కల్పించాలనే ఆలోచన దాదాపు ఐదు దశాబ్దాల నాటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరి కారణంగా మూడు దశాబ్దాలుగా బిల్లు ఆమోదానికి నోచుకోకపోవడం దారుణం అన్నారు. నరేంద్రమోడి ఆధ్వర్యంలో ఎన్‌డిఏ కూటమికి పార్లమెంటులో పూర్తిస్తాయిలో మెజారిటీ ఉన్నందున మహిళా బిల్లు ఆమోదం పొందడం ఖాయం అన్నారు. కాంగ్రెస్‌తో సహా విపక్షాలన్ని వ్యతిరేకించినా బిల్లును అడ్డుకోవడం అసాధ్యం అన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును వ్యతిరేకించి ఎంఐఎం పార్టీ మహిళా ద్రోహి పార్టీ చరిత్రలో మిగిలిపోతుందన్నారు.

## ఆరు హామీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్

### అలవికాని వాగ్దానాలతో అధికారం దక్కించుకోవాలని కుట్రలు

### బిజెపి, ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ విషప్రచారం: బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

### పిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మహిళా నేతలు



**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యుసి సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో సహా ఇతర నాయకులు తెలంగాణాకు ఆరు గ్యారెంటీలు అంటూ ప్రకటించడం తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయడంలో భాగమేనంటూ బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. అలవికాని హామీలతో మోసం చేసి అధికారం దక్కించుకోవాలనే కుట్ర చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంలో భారత ఖ్యాతి విశ్వవ్యాప్తమవుతుంటే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి, జిహెచ్‌ఎంసి మాజీ మేయర్ బండ కార్తీకారెడ్డి, అధికార ప్రతినిధులు విఠల్, రాకేష్‌రెడ్డి, సంతప్ప, కార్యవర్గసభ్యులు రాజవర్ధన్‌రెడ్డి, సునీతారెడ్డిలతో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ బిజెపి వైషమ్యాలు సృష్టిస్తోందంటూ రాహుల్‌గాంధీ విమర్శలు చేశారన్నారు. మోడిపై విష ప్రచారం చేశారు.

జి-20 సమావేశాలతో ప్రపంచవ్యాప్తంగా భారతఖ్యాతిని చాటిని తీరును జీర్ణిఇంచుకోలేకనే కాంగ్రెస్ విషం చిమ్ముతోందన్నారు. దేశాన్ని అభివృద్ధివైపు నడిపిస్తూ, విశ్వగురువుగా నిలపాలనే మోడి కృషిని తట్టుకోలేపోతుందన్నారు. మతచిచ్చు, వైషమ్యాలు సృష్టించేది కాంగ్రెస్ పార్టీ అన్నారు.

సనాతన ధర్మానిది, నాలుగువేల సంవత్సరాల చరిత్ర అన్నార. అలాంటి సనాతన ధర్మాన్ని నాశనం చేయాలనే కుట్ర చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధికి ఆటంకాలు సృష్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. యుపిఏ పాలనలో ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల జాబితాలో భారత్ 11వ స్థానంలో ఇప్పుడు ఐదవ స్థానంలోకి ఎదగిదంటే కారణం నరేంద్రమోడి కృషి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార యావ తప్ప, దేశంపై ప్రేమ ఎంత ఎంత మాత్ర లేదన్నారు. తెలంగాణాకు ఆరుగ్యారెంటీలు అంటున్నారు. అవి అమలుకు నోచుకుని హామీలే అన్నారు. కర్ణాటకలో రూ.4000 పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మీరు ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదన్నారు. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, చత్తీస్‌ఘడ్ లాంటి రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదన్నారు. గాంధీ పేరు పెట్టుకుని ఇన్నాళ్లు దేశాన్ని ఏలినా పేదరికాన్ని నిర్మూలించలేదన్నారు.

ముందుగా కాంగ్రెస్ మూడు గ్యారెంటీలు ఇవ్వాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నుంచి పార్టీ మారరని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్కాములు ఉండవని, తెలంగాణ చరిత్రను తప్పుదారి పట్టియ్యమని ఈ గ్యారెంటీలు ఇచ్చిన తరువాత మాట్లాడాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం అణచివేసింది. ప్రజలను మోసం చేసిందన్నారు. ఎమ్మెల్సీ కవిత రాస్తేను కేంద్రం మహిళా బిల్లు పెట్టినట్లు చెబుతుందని, కవిత వ్యవహారం చూస్తే నవ్వు వస్తుందన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం తోడు దొంగలు అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే రాష్ట్రానికి తగిన న్యాయం జరుగుతుందన్నారు. ఈ సారి బిజెపి అధికారం ఇవ్వాలన్నారు. దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి బిజెపిని గెలిపించాలన్నారు.

## అధికారంలో సగం కావాలన్న మహిళల కల సాకారం కాబోతున్నది: ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** అధికారంలోకి సగం కావాలన్న మహిళల కల సాకారం కాబోతున్నదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనుక బిఆర్ఎస్ కృషి ఉందన్నారు. మహిళా బిల్లుకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఎక్స్(ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి కేంద్ర కేబినెట్ ఒక మంచి నిర్ణయం తీసుకుందన్నారు. కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. అధికారంలో సగం కావాలన్న మహిళల కల సాకారం కాబోతున్నదని, ఇది దేశంలోని ప్రతి ఒక్క మహిళ విజయమన్నారు. 2014లో బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే అసెంబ్లీలో 33శాతం మహిళా రిజర్వేషన్,ఓబీసీ రిజర్వేషన్లను ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిందన్నారు. తొమ్మిదేండ్ల జాప్యం తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే ఓబీసీ,మహిళా రిజర్వేషన్లపై ప్రధాని మోడీకి లేఖలు రాశారని గుర్తు చేశారు. లోక్‌సభలో అధికార పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ ఉండటంతో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఈ బిల్లును ఆమోదించేలా చూడాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## జీవిత బీమా ఏజెంట్లు, ఉద్యోగుల కోసం సంక్షేమ చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** జీవిత బీమా ఏజెంట్లు, ఉద్యోగుల సంక్షేమం కోసం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనల విడుదల చేసింది. జీవిత బీమా ఏజెంట్లకు చెల్లించాల్సి న గ్రాట్యుటీ గరిష్ట మొత్తం 3 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయలకు పెంచింది. అలాగే కొత్త నిబంధనల ప్రకారం నియమించబడిన ఏజెంట్లఉ్ల పునరుద్ధరణ కమిషన్ పొందటానికి అర్హులుగా చేసింది. ఉచిత బీమా 1,50,000 రూపాయల వరకూ చెల్లించబడుతుంది. జీవిత బీమా ఉద్యోగుల కుటుంబం కోసం ఏకరీతి రేటున 30 శాతం మేర పెన్షన్ సౌకర్యం కల్పించింది. ఏజెంట్లు, ఉద్యోగుల ప్రయోజనాలను విస్తరించడం వల్ల వారిలో నైతిక స్థైర్యాన్ని పెంచుతుందని వెల్లడించింది.

## చంద్రబాబు అరెస్ట్ వెనుక కెసిఆర్, మోడీ: మధుయాష్కీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** చంద్రబాబు అరెస్ట్ వెనుక తెలంగాణ సిఎం కెసిఆర్,ప్రధాని నరేంద్రమోడీ పాత్ర ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మదుయాష్కీగౌడ్ ఆరోపించారు. చంద్రబాబు అరెస్ట్‌పై కెసిఆర్ ఇంతవరకు స్పందించలేదని అన్నారు. బిజెపి,బిఆర్ఎస్,వైఎస్సార్సీ మూడు పార్టీలు మ్యాచ్ పిక్సింగ్ చేసుకున్నాయని ఆరోపించారు. ఏపీలో జగన్ గెలిచేందుకు తెలంగాణ సిఎం కెసిఆర్ వందల కోట్లు ఖర్చు చేశారని అందరికీ విధితమేనని, చంద్రబాబుపై ఎన్డీయే ఏర్పడ్డప్పటి నుంచీ మోడికి ప్రత్యేక శతృత్వం ఉందని పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్ట్‌పై ఎఐసిసి జనరల్ సెక్రటరీ, అధికార ప్రతినిధి జైరాం రమేశ్ తమ పార్టీ అభిప్రాయాన్ని తెలిపారని, ఎవరు నేరంచేసినా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని చెప్పా రన్నా రు. చంద్రబాబుకు బెయిల్ కూడా అడ్డుకుంటున్నరంటే, ఆయన అరెస్ట్ వెనుకాలో కెసిఆర్,మోడీ ఉన్నట్లు తమకు పూర్తి సమాచారం ఉందన్నారు.

# మోడీ.. తెలంగాణ విరోధి, విషం చిమ్మడం ఏం సంస్కారం?

## ప్రధాని వ్యాఖ్యలు దిగ్భ్రాంతి కలిగించాయి: మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 19:** తెలంగాణ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యలు మరోసారి దిగ్భ్రాంతి కలిగించాయని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటును మోదీ అవమానించడం ఇదేం తొలిసారి కాదన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో ప్రధాని చేసిన ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్ విభజన అంశాన్ని ప్రస్తావించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మోదీ చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ ట్వీట్ చేశారు. ‘ మోదీ... తెలంగాణ విరోధి, తెలంగాణ మీద పదేపదే ప్రధానికి అదే అక్కసు ఎందుకు? అమృతకాల సమావేశాలను పెరు పెట్టి... విషం చిమ్మడం ఏం సంస్కారం? తెలంగాణ అంటేనే గిట్టినట్టు,పగబట్టినట్టు... మా పుట్టకను ప్రశ్నించడం పద్దతేనా? తల్లిని చంపి బిడ్డను తీశారని అజ్ఞానం.అహంకారంతో ఇంకెన్నిసార్లు మా అస్తిత్వాన్ని అవమానిస్తారు? అని ప్రశ్నించారు. పోరాడి దేశాన్ని ఒప్పించి మెప్పించి సాధించుకున్న స్వరాష్ట్రం పట్ల ఎందుకు కింత చులకన భావం మీకు? ప్రజాస్వామ్య దేవాలయంలో ప్రతిసారి పనిగట్టుగొని మా ఆత్మగౌరవాన్ని గాయపర్చి ఎందుకు ఆనందిస్తున్నారు మీరు? అని ప్రశ్నించారు. వడ్లు కొనండని అడిగితే నూకలు బుక్కమని మా రైతుల్ని మీ కేంద్ర మంత్రి కించపరిచారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? మీలాగనే మీ మంత్రులు మూటలు ఎట్లాగూ మా రాష్ట్రానికి ఇవ్వరు. కనీసం మాటల్లోనూనా మర్యాద చూపించండి. ఏడు మండలాలు గుంజుకొని... లోయర్ సీలేరు ప్రాజెక్టును లాక్కొని పురిట్లోనే మీరు చేసిన తొలి ద్రోహాన్ని మర్చిపోం. నీతి అయోగ్ చెప్పినా నీతి లేకుండా మిషన్ కాకతీయ,భగీరథలకు నిధులను నిరాకరించిన మీ నిర్వాకాన్ని ఏమనాలి? కృష్ణాలో నీటి వాటాలు తేల్చకుండా పదేండ్లుగా దక్షిణ తెలంగాణ రైతుల్ని దగా చేస్తున్న మీ పగను ఎట్లా అర్థం చేసుకోవాలి? అని ప్రశ్నించారు.

### మహిళా బిల్లు పట్ల భారతీయుడిగా గర్వపడుతున్నా

మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం మంగళవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు హర్షం వ్యక్తం చేశారు. మహిళా బిల్లు పట్ల ఓ భారతీయుడిగా గర్వపడుతున్నాంటూ ఓ ట్వీట్ చేశారు. మహిళా బిల్లు కోసం తాము కూడా ఎన్నో ప్రయత్నాలు చేశామని, ఈ బిల్లు సాకారానికి తమ వంతు కృషి చేయడం గర్వంగా ఉందన్నారు. తాము రాజకీయాలకు అతీతంగా లేవనెత్తిన కొన్ని అంశాలు ఉన్నాయన్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అందరూ కలిసిరావాలని కోరారు. మహిళా సాధికారత కోసం బిఆర్ఎస్ ఎన్నో చర్యలు చేపట్టిందని, చాలా ఏళ్ల క్రితమే స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు.

### బిసి మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలి: కేశవరావు

పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుకి బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు వ్యాఖ్యానించారు. మంగళవవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. మహిళా బిల్లుతో పాటు... బీసీ మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాలని, 2010లో కూడా ఇదే సమస్య వచ్చిందని పేర్కొన్నారు. కొన్ని పార్టీలు బీసీలకు వ్యతిరేకంగా ఉన్నాయని, బీసీలను అణగదొక్కేందుకు ప్రయత్నం చేస్తున్నాయని, ఎక్కడైనా ఏ పార్టీ అయినా, పెత్తనం ఉన్న చోట బీసీలను అణిచి వేస్తున్నారన్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పించడంలో బిఆర్ఎస్ కొంత బెటర్ అని, మహిళ బిల్లు కోసం ఎమ్మెల్సీ కవితనే కాదు ఎందరో ఉద్యమం చేశారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మొత్తం మహిళా బిల్లు కోసం కొట్లాడిందని, మహిళా నాయకురాలిగా కవిత ఉద్యమం చేస్తోందన్నారు. ఎన్నికల్లో బీసీలకు సీట్ల గురించి అన్ని పార్టీలు ఒకే వైఖరితో ఉన్నాయని, బీసీలు పోరడాలని కేశవరావు పేర్కొన్నారు.

## దర్శకత్వంలో దమ్మున్న మహోన్నతుడు ఎ.కోదండరామిరెడ్డి

### కేంద్ర మాజీమంత్రి డా. టి.సుబ్బరామిరెడ్డి



కోదండరామిరెడ్డిని ఘనంగా సత్కరిస్తున్న టి.సుబ్బరామిరెడ్డి, బి.కృష్ణయ్య, వంశీరామరాజు, రోజారమణి, శారద, సుధాకర్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 19, ప్రభాతవార్త :** అక్కినేని నాగేశ్వరరావుతో తనకు 6దశాబ్దాల స్నేహమని, ఆయన మరణించినా ఎప్పుడూ నా కళ్లముందు, కలలోనూ కదలాడుతూనే ఉంటారని, సినీచరిత్రలో ఆయన నటించిన సినిమాలు ఒక ఎత్తయితే, జీవిత ప్రయాణం, ప్రమాణాలు మరో ఎత్తని, ఎఎన్ఆర్ ఎన్నటికీ మరుపురాని మహోన్నతుడన్న కేంద్ర పూర్వమంత్రి డా. టి.సుబ్బరామిరెడ్డి తనకు అత్యంత సన్నిహితుడు దర్శకత్వంలో దమ్మున మహోన్నత దర్శకుడు ఎ.కోదండ రామిరెడ్డి నిత్య యవ్వనుడని, ఆయన దర్శకత్వం వహించిన 90శాతం సినిమాలు హిట్‌చేయడం అనితరసాధ్యమని కొనియాడారు. అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలు జరుపుకొంటున్న సందర్భంలో ఎ.కోదండ రామిరెడ్డి సినీ జీవిత స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా జరిపిన వంశీరామరాజు, శారదలను అభినందించారు.

విశ్వవిఖ్యాత నటులు శోభన్‌బాబు, చిరంజీవి వంటి పలువురు నటులకు హిట్ సినిమాలు చేసిన ప్రఖ్యాత దర్శకుడు కోదండరామిరెడ్డి సినీస్వర్ణోత్సవం వేడుకలు వంశీ ఆర్ట్ థియేటర్స్ భారత్, శారద ఆకునూరి అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో వైభవోపేతంగా జరిగింది. ప్రముఖ సినీదర్శకుడు రేలంగి నరసింహారావు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వంశీ సంస్థల అధినేత శిరోమణి వంశీరామరాజు స్వాగతం పలుకగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర మాజీమంత్రి కళాబంధు డా. టి.సుబ్బరామిరెడ్డి, విశిష్ట అతిథులు బొల్లినేని కృష్ణయ్య, బి.గోపాల్, టి.ప్రసాద్, ఎస్.గోపాల్‌రెడ్డి, శారద, కె.రవి, వి.మురళి, వంశీరామరాజు, నర్సింహారావు, రోజారమణి, పూర్ణిమ. రామసత్యనారాయణ, శుభలేఖ సుధాకర్, శివలతో కలిసి సినీజీవిత స్వర్ణోత్సవ వేడుక జరుపుకొంటున్న ప్రముఖ చలనచిత్ర దర్శకుడు ఎ.కోదండ రామిరెడ్డిని ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. సభకుముందు ప్రముఖ గాయని ఆకునూరి శారద సమర్పణలో మళ్ళీమళ్లీ ఇది రానిరోజు శీర్షికన కోదండ రామిరెడ్డి దర్శకత్వం వహించిన సినిమాల్లో ఆణిముత్యాల్లాంటి సినీగీతాల ఆలాపనతో సినీసంగీత విభావరి ఆహుతులకు వీనులవిందు చేసింది.

## ప్రజలను మభ్యపెట్టేందుకే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు

≫ నిర్వహిస్తే కేంద్రంలో ఉన్నవారికి నచ్చలేదని కెటిఆర్ అన్నారు. మానిన గాయాలను మళ్లీ కదిలించేలా రజాకార్ సినిమాతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రజాకార్,కశ్మీర్ ఫైల్స్,కేరళ స్టోరీ అంటూ భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వం,బిజెపి తొమ్మిదేళ్లుగా దేశానికి,రాష్ట్రానికి అనేక మోసాలు చేసిందని ఆరోపించారు. మోడీ భ్రమల నుంచి ప్రజల బయట పడుతున్నారన్నారు. కిషన్‌రెడ్డికి ధైర్యముంటే 18 కోట్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలేమయ్యాయని మోదీ ఇంటి వద్ద ధర్నా చేయాలని కెటిఆర్ అన్నారు. ఖమ్మం రాజకీయాలపై కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు డబ్బులిస్తే తీసుకోండి కానీ, ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు ఏ టు జెడ్ కుంభకోణాలు చేసి డబ్బులు బాగా సంపాదించారని, ఆ డబ్బుతోనే ఓట్లు కొనుగోలు చేసి అధికారంలోకి రావొచ్చునని పగటి కల కంటున్నారన్నారు. కాబట్టి వారికి బుద్ధి చెప్పాల్సి ఉందని, ముల్లును ముల్లుతోనే.. మోసాన్ని మోసంతోనే జయించాలన్నారు. ఖమ్మంలో కొందరు బిఆర్ఎస్‌ను వీడి వెళ్లిపోయారని... ఫర్యాలేదన్నారు. టికెట్,సీటు దక్కలేదన్న తమ బాధను ప్రజల బాధగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఆ నాయకులు అభివృద్ధి ఎందుకు చేయలేదన్నారు. ఖమ్మం జిల్లాలో నాలుగు రకాలుగా చీలిపోయి అభివృద్ధికి దూరం కావద్దని మంత్రి కెటిఆర్ అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగరేసి,కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా చేయాలని ఖమ్మం ప్రజలను కెటిఆర్ కోరారు.

## వివేకానంద రెడ్డి హత్య కేసు...
## శివశంకర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, సెప్టెంబరు 19 , ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న శివశంకర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు మంగళవారం డిస్మిస్ చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎ5గా వున్న శివశంకర్ రెడ్డి ప్రస్తుతం చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా వుండడం తెలిసిందే. తనకు బెయిల్ ఇవ్వాలని అతను సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకోగా దీనిపై గత ఆగస్టు నెల 24న వాదనలు ముగిశాయి. ఈ నెల నాలుగవ తేదీన విచారణ చేబట్టిన సిబిఐ కోర్టు మంగళవారం నాడు సిబిఐ వాదనలతో ఏకీభవిస్తూ బెయిల్ పిటిషన్‌ను కొట్టి వేసింది.

## పోలీసు పహారాలో గణేశ మండపాలు
### నేటి నుంచి నిమజ్జనం మొదలు

**హైదరాబాద్, సెప్టెంబరు 19 , ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు సోమవారం నాడు ఘనంగా మొదలయ్యాయి. ఈ సందర్భంగా మండపాల వద్ద భారీ పోలీసు పహరా కొనసాగుతోంది. జంట నగరాలు, శివార్లలోనే మండపాలు ఎక్కువగా వుండడంతో బందోబస్తు ఈ ప్రాంతంలోనే అధికంగా వుండడం గమనార్హం. మరోవైపు వినాయకచవితి ఉత్సవాలు మొదలై బుధవారం నాటికి మూడు రోజులు కానుండడంతో నిమజ్జనానికి ట్యాంక్‌బండ్‌లోని నెక్లెస్ రోడ్ సహా రాష్ట్రంలోని చెరువులు, కుంటల వద్ద పోలీసు, పౌర అధికారులు ఏర్పాట్లు చేయసాగారు. తెలంగాణలో ముఖ్యమైన పండగల్లో ఒకటిగా పేరొందిన వినాయక చవితి వేడుకలు ఈసారి మరింత శోభాయమానంగా సాగుతోంది. 11 రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పోలీసు యంతాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఉగ్రవాదులతో పాటు సంఘ విద్రోహకుల నుంచి ముప్పు వుందని నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అన్ని మండపాల వద్ద పోలీసు పహారా ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షా 50 వేలకుపైగా విగ్రహాలు ప్రతిష్టించినట్లు పోలీసులకు సమాచారం అందింది. అన్ని మండపాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వీటిని సమీపంలోని పోలీసు స్టేషన్లకు, కమాండ్ కంట్రోల్ కేంద్రాలకు అనుసంధానం అయ్యేలా చూశారు. ప్రతీ మండపం వద్ద పోలీసులతో పాటు నిర్వాహకుల తరపున కొందరు వాలింటర్లు 24 గంటల పాటు పహారా వుండేలా చూడసాగారు. దేశంలోని ముఖ్యమైన గణపతి మండపాల్లో ఒకటైన ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ధూంధాంగా పూజలు కొనసాగుతున్నాయి. సోమవారం నాడు ఖైరతాబాద్ గణేషుడికి గవర్నర్ తమిళిసై మొదటి పూజలు చేయగా ఆమెతో పాటు ప లువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గణేశ వేడుకల దృష్ట్యా భద్రతను ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షిస్తున్నారు.

## నేటి నుంచి పిజిఇసెట్ సెకండ్‌ఫేజ్ కౌన్సెలింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 19 , ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలోలన ఎంఈ, ఎంటెక్, ఎం ఆర్క్, ఎం ఫార్మసీ, ఫార్మ్ డీ(పీబీ) కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 సెకండ్ ఫేజ్ కౌన్సె లింగ్ నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో పేమెంట్ చేసి దరఖాస్తు చేసుకోవాలని పీజీఈసెట్-2023 అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26న వెబ్ ఆప్షన్లకు అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 27, 28 తేదీల్లో వెబ్ ఆప్షన్లను ఇవ్వాలి. 29న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సాకర్యం కల్పించారు. అక్టోబర్ 3న సీట్ల కేటాయింపు చేస్తారు.

## రాష్ట్రంలో 63 చోట్ల మహిళల ఆధిక్యం

≫ జాన్సన్ రాథోడ్ నాయక్), నిర్మల్-1,22,6966(ఇంద్రకరణ్‌రెడ్డి), ముధోల్- 1,19,092 (విఠల్‌రెడ్డి),ఆర్మూర్-1,05,657(ఆశన్నగారి జీవన్‌రెడ్డి), బోధన్-1,06,222 (మహ్మద్ షకీల్ అహ్మద్),నిజామాబాద్ అర్బన్-1,38,615 (బిగాల గణేష్ గుప్త),నిజామాబాద్ రూరల్-1,27,602(బాజిరెడ్డి గోవర్దన్), బాల్కొండ-1,11,424(వేముల ప్రశాంత్‌రెడ్డి), ఎల్లారెడ్డి-1,07,603(జాజుల సురేందర్), కామారెడ్డి-1,17,783(సిఎం కెసిఆర్), కోరుట్ల-1,16,536(డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల),జగిత్యాల-1,09,853(డాక్టర్ ఎం.సంజయ్‌కుమార్), ధర్మపురి(ఎస్సీ)-1,07,068(కొప్పుల ఈశ్వర్),మంథని-1,10,840(పుట్టా మధు),పెద్దపల్లి-1,20,120(దాసరి మనోహర్‌రెడ్డి), చొప్పదండి(ఎస్సీ)-1,16,006(సుంకె రవి శంకర్),మానకొండూర్(ఎస్సీ)-1,07,087(రసమయి బాలకిషన్), హుజురాబాద్-1,19,632(పాడి కౌశిక్‌రెడ్డి),వేములవాడ-1,07,839 (చల్మెడ లక్ష్మీనరసింహారావు),సిరిసిల్ల-1,16,066(కెటిఆర్), ఆంథోల్(ఎస్సీ)-1,14,077(చంటి క్రాంతి కిరణ్),సంగారెడ్డి-1,07,750(చింతా ప్రభాకర్), మెదక్-1,05,075(ఎం.పద్మా దేవందర్‌రెడ్డి),నర్సాపూర్-1,04,712 (పెండింగ్),హుస్నాబాద్-1,14,218(వొడితెల సతీశ్‌కుమార్), సిద్దిపేట-1,09,938(హరీశ్‌రావు),గజ్వేల్-1,26,814(సిఎం కెసిఆర్), తాండూర్ 1,11,529 (పైలెట్ రోహిత్‌రెడ్డి), కొడంగల్-1,08,157(పట్నం నరేందర్‌రెడ్డి), దేవరకొండ(ఎస్టీ)- 1,07,951(రవీంద్ర కుమార్ రమావత్), గద్వాల-1,18,447(బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి),అలంపూర్(ఎస్సీ)-1,11,439(వీఎం అబ్రహం), నాగార్జునసాగర్-1,09,992(నోముల భరత్),మిర్యాలగూడ-1,07,265 (నల్లమోతు భాస్కర్‌రావు), నల్లగొండ-1,14,211(కంచర్ల భూపాల్ రెడ్డి), హుజూర్‌నగర్-1,17,299(సైదిరెడ్డి),కోదాడ-1,14,706(బొల్లం మల్లయ్య యాదవ్), సూర్యపేట-1,13,049(జగదీష్‌రెడ్డి), జనగామ-1,10,512 (పెండింగ్), ఘన్‌పూర్ స్టేషన్(ఎస్సీ)-1,17,439(కడియం శ్రీహరి), మహబూబాబాద్(ఎస్టీ)- 1,19,343(బానోత్ శంకర్ నాయక్),నర్సంపేట-1,10,271(పెద్ది సుదర్శన్‌రెడ్డి), వరంగల్ ఈస్ట్-1,20,903(నన్నపునేని నరేందర్), వర్ధన్నపేట(ఎస్సీ)-1,25,541(ఆరూరి నరేశ్),పరకాల-1,05,788(చల్లా ధర్మారెడ్డి),వరంగల్ వెస్ట్-1,34,053(దాస్య వినయ్ భాస్కర్), ఇల్లందు(ఎస్టీ)-1,05,638(హరిప్రియ నాయక్), కొత్తగూడెం-1,17,338(వనమా వెంకటేశ్వరరావు), ఖమ్మం-1,59,527(పువ్వాడ అజయ్‌కుమార్), పాలేరు-1,14,636(కందాల ఉపేందర్‌రెడ్డి), మధిర(ఎస్సీ)-1,07,698(లింగాల కమల్‌రాజు), సత్తుపల్లి(ఎస్సీ)-1,15,405(సండ్ర వెంకట వీరయ్య), నారాయణపేట-1,07,139(ఎస్.రాజేందర్‌రెడ్డి),మక్తల్-1,11,870(చిట్టెం రామ్మోహన్‌రెడ్డి),బాన్సువాడ-94,941(పోచారం శ్రీనివాస్‌రెడ్డి),జుక్కల్(ఎస్సీ)-95,512(హన్మంతు షిండే),దుబ్బాక-95,375(కొత్త ప్రభాకర్‌రెడ్డి), పినపాక(ఎస్టీ)-94,012(రేగా కాంతారావు),ఆశ్వారావుపేట(ఎస్టీ)-76,305(మెచ్చా నాగేశ్వరరావు), భద్రాచలం(ఎస్టీ)-74,121(తెల్లం వెంకట్రావు) స్థానాల్లో మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉన్న నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ వర్తింప చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## పోల్‌వాల్ట్ ఛాంపియన్ ఆర్మాండ్ డుప్లాంటిస్

**యుగెనా, సెప్టెంబరు 19 :** పోల్‌వాల్ట్ గేమ్‌లోసంచలన రికార్డు నమోదయింది. యుగెనా వేదికగా జరుగుతున్న డైమండ్ లీగ్ ఛాంపియన్‌షిప్‌లో స్వీడెన్ ప్లేయర్ ఆర్మాండ్ డుప్లాంటిస్ సరికొత్తరికార్డు నమోదుచేసాడు. తన పేరిట ఉన్న ప్రపంచ రికార్డు తానే అధిగమించాడు. పోల్ సాయంతో 6.23 మీటర్లు ఎత్తుదూకి సరికొత్త రికార్డు నమోదు చేసాడు. ఫిబ్రవరిలో జరిగిన క్లెర్మోంట్ ఫెర్రాడ్ టోర్నీలో 6.22 మీటర్లతో ప్రపంచ రికార్డు నమోదుచేసిన ఆర్మాంట్ డుప్లాంటిస్ తాజా ఆటతో తన రికార్డు తానే అధిగమించాడు. ఒలింపిక్ ప్రపంచ చాంపియన్ జావెలిన్ త్రోయర్ నీరజ్‌చోప్రా డైమండ్‌లీగ్ ఛాంపియన్ టైటిల్ సాధించలేకపోయాడు. గ్రాండ్ ఫైనల్‌లో చోప్రా 83.80 మీటర్లు జావెలిన్‌ను విసిరి రెండోస్థానంలో నిలిచాడు. గతనెలలోప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన చోప్రా ఈసారి ఉత్తమ ప్రదర్శనచేయలేకపోయాడు.





చెక్‌రిపబ్లిక్‌కు చెందిన వాడ్లెచ్ 84.24 మీటర్లు దూరం జావెలిన్‌ను విసిరి డైమండ్‌లీగ్ ఛాంపియన్గఆ నిలిచాడు. ఫిన్‌లాండ్‌కు చెందిన హెలాండర్ 83.74 మీటర్లు విసిరి మూడోస్థానంలో ఉన్నాడు. చోప్రా 85 మీటర్లు అంతకంటే తక్కువదూరం విసరడం ఈసీజన్‌లో ఇదేప్రథమం. 2022 జ్యూరిచ్ డైమండ్ లీగ్ ఫైనల్‌లో చోప్రా 88.44 మీటర్లు విసిరి స్వర్ణం సాధించాడు.

## రజనీకాంత్‌కు గోల్డెన్ టికెట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** వన్డేప్రపంచకప్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు బిసిసిఐ పెద్ద ఎత్తున ఏర్పాట్లుచేస్తోంది. అలాగే టోర్నీకి మరింత ఆదరణ వచ్చేవిధంగా దేశంలోని ప్రముఖులకు గోల్డెన్ టికెట్ అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులోభాగంగా బిసిసిఐ కార్యదర్శి జైషా స్వయంగా వివిధరంగాలకు చెందినప్రముఖుల ఇళ్లకు వెళ్లి గోల్డెన్ టికెట్‌ను అందిస్తున్నారు. అగ్రకథానాయకుడు, సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను జైషా కలిసి వన్డేప్రపంచకప్ గోల్డెన్ టికెట్‌ను అందచేసారు. స్టేడియానికి వచ్చి మ్యాచ్ వీక్షించాలని రజనీని జైషా కోరారు. ఇందుకు సంబంధించినచిత్రాన్ని బిసిసిఐ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేసింది. ఇటీవల జైషా బాలివుడ్ దిగ్గజ నటుడు అమితాబ్‌బచ్చన్, మాజీ క్రికెటర్ సచిన్‌టెండూల్కర్‌లను కలిసి వన్డేప్రపంచకప్ గెల్డోన్ టికెట్లు అందించిన సంగతి తెలిసిందే.

## టాలెంట్ ఉన్నా సంజూశాంసన్ అన్‌లక్కీ!





**ముంబయి, సెప్టెంబరు 19:** క్రికెట్‌లో రాణించాలంటే ఆటతోపాటు అదృష్టంకూడా ఉండాలి. సీనియర్‌క్రికెటర్ సంజూశాంసన్‌కు మాత్రం ఆట ఉన్నప్పటికీ దురదృష్టం వెన్నాడుతోంది. 2015లో భారత్ తరపున డెబ్యూచేసిన సంజూశాంసన్ స్టార్‌గా మారతాడని భహవించారు. ఇప్పటివరకూ 40 మ్యాచ్‌లు కూడా ఆడలేదు. టీమ్‌లో ప్లేస్‌కోసం ఇప్పటికీ ఎదురుచూస్తున్నాడు. ధోనీ ఉన్నపుడు వికెట్‌కీపర్‌గా కూడా సాధించుకోలేకపోయాడు. ధోనీ రిటైర్మెంట్ తర్వాత అయినా ఫిక్స్‌డ్‌ప్లేస్ ఉంటుందని ఆశించినా భంగపాటు తప్పలేదు. రిషబ్‌పంత్, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌కారణంగా తుదిజట్టులోకి రాలేకపోతున్నాడు. అవకాశాలు వచ్చినా వాటిని వినియోగించుకోలేకపోయాడు. దీనితో 2023 వన్డే వరల్డ్‌కప్‌కోసం ఎంపికచేసిన జట్టులోచోటు సాధించలేకపోయాడు. ఖాళీల్లో కౌంటీ క్రికెట్ ఆడదామని భావించాడు. అందుకు ఒప్పందం ఖరారవుతున్న సమయంలో ఆసియాకప్ 2023 జట్టులో స్టాండ్‌బైగా వచ్చాడు. దీనితో టీమిండియాలో ఆడొచ్చని భావించి కౌంటీల్లో ఆలోచన విరమించుకున్నాడు. రాహుల్ ఫిట్‌నెస్ సాధించడం, ఇషాన్ రాణిస్తుండటంతో టోర్నీ మధ్యలోనే ఇండియాకు తిరిగొచ్చాడు. చైనాలోజరిగే ఏసియన్ గేమ్స్‌లో కూడా చోటుసాధించలేకపోయాడు. కనీసం వరల్డ్‌కప్‌లో రిజర్వుడు ప్లేయర్‌గా అయినా ఉంటాడని భావించినా అదికూడా నెరవేరలేదు. ఇపుడు వరల్డ్‌కప్ జట్టుప్రకటన తర్వాత సంజూపరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆసీస్‌జట్టులోకూడా సంజూపేరు లేకపోవడంతో ఆతని ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో బిసిసిఐ సెలక్టర్లపై విరుచుకుపడుతున్నారు.

### ఆసీస్ మూడు వన్డేల సిరీస్ కోసం
# భారత్ జట్టు ఇదే

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** వన్డే వరల్డ్‌కకప్‌కు ముందు భారత్ ఆడనున్న చివరి వన్డేసిరీస్‌కు సెలక్షన్ కమిటీ జట్టునుప్రకటించింది. ఆస్ట్రేలియాతోజరిగే మూడు వన్డేల సిరీస్‌కోసం రెండుజట్లను ఎంపికచేసింది. తొలి రెండు వన్డేలకోసం ఎంపికచేసిన జట్టులో పలువురు సీనియం ప్లేయర్లకు విశ్రాంతిఇచ్చింది. జట్టుకు కెప్టెన్‌గా కెఎల్‌రాహుల్, వైస్‌గా రవీంద్రజడేజాను ఎంపికచేసింది. తొలిరెండు వన్డేలనుంచి రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, హార్ధిక్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్‌లకు విశ్రాంతి ఇచ్చారు. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు మూడు మ్యాచ్‌ల్లోను చోటిచ్చారు. తొలి రెండు వన్డేలకోసం కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, రుతురాజ్‌గైక్వాడ్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్య కుమార్ యాదవ్, తిలక్‌వర్మ, ఇషాన్ కిషన్, శార్దూల్‌ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్ సిరాజ్, ప్రసిద్‌కృష్ణలున్నారు. ఇక మూడో వన్డేకోసం రోహిత్‌శర్మ, హార్ధిక్ పాండ్యా, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్‌దీప్ యాదవ్,రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్‌లు ఉంటారు. ఈ సిరీస్‌కోసం ఇప్పటికే ఆసీస్‌కూడా జట్టును ప్రకటించింది. మ్యాచ్‌లన్నీ భారత కాలమానంప్రకారం 1.30 గంటలకుప్రారంభం అవుతాయి. ఆసీస్‌జట్టులో ప్యాట్‌కమిన్స్, సీన్ అబ్బాట్, అలెకన్స కేరీ, నాతన్ ఇల్లిస్, కామెరూన్‌గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, జోష్ ఇంగ్లీష్, స్పెన్సర్ జాన్సన్; మార్నస్ లబుషేన్, మిచెల్‌మార్ష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, తన్వీర్ సంఘా, మాత్యూషార్ట్, స్టీవ్‌స్మిత్, మిచెల్‌స్టార్క్, మార్కస్ స్టొయినిస్, డేవిడ్‌వార్నర్, ఆడమ్ జంపాలున్నారు. తొలి వన్డే ఈనెల 22న మొహాలిలోను, రెండో వన్డే 24వ తేదీ ఇండోర్‌లోను, మూడో వన్డే 27న రాజ్‌కోట్ వేదికగా జరుగుతాయి.





## ఐఐటి బాంబే విద్యార్థికి రూ.3.7 కోట్ల వార్షిక వేతన ప్యాకేజి

**ముంబయి, సెప్టెంబరు 19:** విద్యార్థులకు ప్లేస్‌మెంట్లలోవస్తున్న వేతన ప్యాకేజిల్లో ఐఐటి విద్యార్థులు రికార్డు సృష్టిస్తున్నారు. ఈసారి కూడా బాంబే ఐఐటి విద్యార్థి ఒకరికి ఏడాదికి రూ.3.7 కోట్ల వార్షిక వేతన ప్యాకేజి లభించిందని ఐఐటి బాంబే ప్రకటించింది. ఒకవిదేశీ కంపెనీనుంచి ఈ ప్యాకేజి లభించినట్లు ఐఐటి బాంబే చెప్పింది. మరో విద్యార్థికి ఒక దేశీయ కంపెనీ 1.7 కోట్లప్యాకేజిని ఆఫర్‌చేసింది. ఈ రెండు ఆఫర్లను సదరు విద్యార్థులు అంగీకరించినట్లు తెలిపింది.వారి పేర్లను మాత్రం బహిర్గతం లేదు. గత ఏడాది ఐఐటి బాంబే విద్యార్థికి అంతర్జాతీయ కంపెనీనుంచి రూ.2.1 కోట్ల ప్యాకేజి లభించింది. మరో విద్యార్థికి దేశీయ కంపెనీనుంచి 1.8 కోట్ల వార్షిక వేతన ఆఫర్‌వచ్చింది. 2022-23 ప్లేస్‌మెంట్లలో మొత్తం 300 ఆఫర్లు రాగా 194 మంది వాటిని అంగీకరించినట్లు ఐఐటి బాంబే వెల్లడించింది. వీరిలో 16 మందికి రూ.కోటికిపైగా వార్షిక ప్యాకేజి లభించింది..జులై 2022 నుంచి జూన్ 2023వరకూ జరిగిన ప్లేస్‌మెంట్లకు మొత్తం 2174మంది విద్యార్థులు రిజిష్టరుచేసుకున్నట్లు తెలిపింది. వీరిలో 1845 మంది క్రియాశీలకంగా పాల్గొన్నారు. 65 మందికి విదేశీ ఆఫర్లు వచ్చాయి. అమెరికా, జపాన్, యుకే, నెదర్లాండ్స్, హాంకాంగ్, తైవాన్‌లలోని అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగాలు వచ్చాయని ఐఐటి ంబాంబే వెల్లడించింది. ఐటి, సాఫ్ట్‌వేర్ విభాగాల్లో తక్కువమందిని నియమించుకున్నాయి. 302 మంది ఈ విభాగాలకంపెనీల్లో ఉఉద్యోగాలుపొందారు. ట్రేడింగ్, ఫైనాన్స్, ఫిన్‌టెక్ కంపెనీలు అత్యధికంగా సాఫ్ట్‌వేర్ ఐటి విద్యార్థులనునియమించుకున్నట్లు తెలిపింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Superior Printers (P) Ltd. and published at Plot No.4-40/1, Alugunuru, 'X' Roads, Karimnagar-505527. Ph:2223355,2277034, 35, FAX: 2277036; Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. RNI No.APTEL/2001/07563.